జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 102 విశాఖపట్నం సోమవారం 19 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## నా వారాహిని ఆపి చూడండి..

# నేనేంటో చూపిస్తా: పవన్ కల్యాణ్

అమరావతి : ఎన్నికల రథం వారాహిని ఆపి చూడండి.. నేనేంటో చూపిస్తా చూపిస్తానంటూ అధికార పార్టీకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. సత్తెనపల్లిలో కౌలు రైతు భరోసా యాత్రలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాదన్నారు. ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వ్యతిరేక శక్తులను ఏకం చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ దుశ్చర్యల వల్లే రోడ్ల మీదకు వచ్చి పోరాడుతున్నానన్నారు. ఎవరికో కొమ్ముకాస్తున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ, తెలుగుదేశం పార్టీలకు అమ్ముడుపోయే ఖర్మ నాకు లేదని, పింఛన్లు, బీమా సొమ్ము నుంచి కమీషన్లు కొట్టేసే రకం కాదన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను ఇంకముందూ



అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ వాడుకుంటోందని విమర్శించారు. ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లాఠీ దెబ్బలు తినేందుకైనా.. జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో చాలా గొడవలు వస్తాయన్నారు. అధికారం పోతుందని వైఎస్సార్ కాంగ్రెస్ దాడులు చేసే అవకాశాలుంటాయన్నారు. మాచర్లలో పార్టీ కార్యాలయం తగులబెట్టడం చూశామని, జనసేన నేతలు ఎన్నికల వ్యూహం వదిలేస్తే తాను చూసుకుంటానన్నారు. జనసేనను అధికారం దిశగా నడిపించే బాధ్యత మాది అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మీరందరు కోరుకుంటే నేను సీఎం అవుతా.. లేకపోతే కానన్నారు. వైఎస్సార్ సీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వననే మాటకు కట్టుబడి ఉన్నానని, నేను మీ కోసం పని చేయకపోతే నా చొక్కా పట్టుకోండి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా సత్తెనపల్లికి వచ్చిన పవన్ కల్యాణ్ గుంటూరు శివారు నల్లపాడు వద్ద అభిమానులు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. అయితే, పోలీసులు ఇందుకు అభ్యంతరం తెలిపారు. గజమాల వేస్తామని తమకు ముందుగా సమాచారం ఇవ్వలేదని పోలీసులు పేర్కొనగా.. మాల కూడా వేయనివ్వరా? అంటూ జనసేన నేతలు నిరసన తెలిపారు.

## విజయవాడ లో బహుజన రాజ్యాధికారం కోసం

# వర్క్ షాప్ ను నిర్వహించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనులందరిని ఏకతాటిపైకి తెస్తూ ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బహుజన రాజ్యాధికారం అంశం పై విజయవాడ లో వర్క్ షాప్ నిర్వహించింది. విజయవాడ స్నేహ కార్యాలయము లో జరిగిన ఈ వర్క్ షాప్ కు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి. అప్పారావు అధ్యక్షత వహించగా, సమావేశంలో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల. శివ భాగ్య రావు పాల్గొని, మెంటార్స్ /ఫుల్ టైం లీడర్స్ కు దిశానిర్దేశం చేశారు. పార్స్ పై



అవగాహన తో మెంబర్షిప్ పెంచాలని, పార్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని, అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి పార్స్ ను బలోపేతం చేయాలని కోరారు. బహుజన రాజ్యాధికార సాధనలో ముఖ్య భూమిక పోషించాల్సిన బాధ్యత ,మెంటర్, ఫుల్ టైం లీడర్స్ పై ఉందన్నారు. ఈ వర్క్ షాప్ ను అంబేద్కర్ . కంటెంట్ ఓనర్ నేరెళ్ళ. కోటేశ్వరరావు ప్రారంభించగా, బహుజనులు సమిష్టి కృషి చేసిన' మహనీయుల అంబెద్కర్,పూలే కలలను నిజం చేయాలని పిలుపు నిచ్చారు. అంబెద్కర్ టివి . కంటెంట్ ఓనర్, స్నేహ హెచ్ ఆర్ పద్మా శర్మ పార్స్ మెంబర్ షిప్ ఆన్ లైన్ లో చేసే విధానాన్ని, ఫుల్ టైం లీడర్స్ విధి విధానాలను"పవర్ పాయింట్ ప్రజెంటేషన్" ద్వారా వివరించారు. రాజేంద్రన్"మెంటర్స్" విధులు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్ కు విధి విధానాలను వివరించారు. **బాపట్ల పార్లమెంట్ ఇంఛార్జి బాబురావు "ఎం ఎ ఎం (మామ్ )" గురించి వివరిస్తూ ఆయన గళంతో పాటలు పాడి మామ్ గురించి ఆలోచింపజేస్తూ సబికులను ఉత్తేజపరిచారు.** బహుజన రాజ్యాధికారం సాధనకు"మాస్టర్ కి టివి ఛానల్, ప్రజాపాలన పేపర్ ఉపయోగించు కోవాలని పార్స్ కోశాధికారి గురజాల. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన మెంటార్స్, ఫుల్ టైం లీడర్స్, ఫైనాన్షియల్ అడ్వైజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లకు మెటీరియల్ తో పాటుగా ఐ డి కార్డులను ను అందించారు. ఈ సందర్భంగా ఫైనాన్షియర్ అడ్వయిజర్ లకు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లకు చార్ట్ ను రూపొందించి దాని వివరాలు వెల్లడించారు. **(మిగతా 2లో..)**



## పోలవరం సందర్శనకు అనుమతివ్వండి..

### సీఎం జగన్‌కు ఏపీసీసీ చీఫ్ గిడుగు లేఖ

న్యూఢిల్లీ, : జనవరి మొదటివారం లో పోలవరం ప్రాజెక్టు సందర్శనకు అనుమతినివ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి రాసిన 2 పేజీల లేఖను ఆదివారం ఢిల్లీలో మీడియాకు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నిపుణుల బృందం జనవరి మొదటివారంలో పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నట్టు ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవధారగా చెప్పుకునే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న అనుచిత జాప్యంపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని గిడుగు డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా ఉందని, రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన ఘనత కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వానిదేనని ఆయన వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కల అని, ఆయన వారసుడైన ముఖ్యమంత్రి జగన్ తండ్రి కలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానిం గచారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు గగు 2004-2014 మధ్య కాలంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరయ్యాయని గుర్తుచేశారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు కుమారై వివాహానికి హాజరైన.. జగన్



విజయవాడ: సీఎం జగన్ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కుమారై ..డాక్టర్ లలిత నాగదుర్గ వివాహానికి హాజరైయ్యారు. మంగళగిరి సీకే కన్వెన్షన్స్ లో ఈ వివాహం ఘనంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు సీఎం జగన్ హాజరయిన సీఎం జగన్ కు మల్లాది విష్ణు, ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. వివాహ మండపం వద్దకు చేరుకున్న సీఎం జగన్ వధూవరులు డాక్టర్ లలిత నాగదుర్గ, డాక్టర్ సాయి సూర్యతేజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఆశీస్సులు అందజేశారు. ఈ వివాహానికి మంత్రి జోగి రమేశ్, ఇతర వైసీపీ నేతలు కూడా హాజరయ్యారు.

## ప్రారంభోత్సవానికి ముందే కుప్పకూలిన వంతెన



బీహార్‌లోని బెగుసరాయ్‌లో గండక్ నదిపై నిర్మించిన 206 మీటర్ల పొడవైన వంతెన కుప్ప కూలింది. బ్రిడ్జి ముందు బాగం కూలి నదిలో పడిపోయింది. ప్రారంభోత్సవానికి ముందే చోటు చేసుకున్న ఈ ఘటనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ. 13 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం జరిగింది. నబార్డ్ పథకం కింద బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అయితే యాక్సస్ రోడ్డు లేకపోవడంతో బ్రిడ్జి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. కొద్దిరోజుల క్రితమే బ్రిడ్జి ముందు భాగంలో పగుళ్లను గుర్తించారు. డిసెంబర్ 15న ఈ విషయంపై అధికారులకు లేఖ రాయడం జరిగింది. అయితే ఈలోపే బ్రిడ్జి ముందు భాగం కుప్పకూలింది. అచహాక్ గండక్ ఘాట్ నుంచి ఆక్రిత టోల చౌకి, బిషన్‌పూర్ మధ్య ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని 2016లో ప్రారంభించి 2017లో పూర్తి చేశారు.

## టీచర్ల బదిలీల

## దరఖాస్తుకు ఒక రోజు గడువు పెంపు



అమరావతి,: టీచర్ల బదిలీలకు దరఖాస్తు చేసుకునే గ్రేడ్ 2 హెడ్మాస్టర్లు, టీచర్లకు గడువు తేదీని మరోరోజు పెంచారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు తేదీని ఈనెల 18వ తేదీ నుంచి 19వ తేదీకి మార్చారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చల మేరకు బదిలీల మార్గదర్శకాల్లో కొన్ని మార్పులు చేశారు. ఈమేరకు సవరించిన మార్గదర్శకాలను ఆదివారం విడుదల చేశారు. సవరించిన మార్గదర్శకాల ప్రకారం 40 శాతం, ఆ పైన అంధత్వం ఉన్న టీచర్లకు బదిలీల నుండి తప్పించారు. అర్థోపెడిక్ సమస్యతో అంగవైకల్యం గల టీచర్లను కూడా బదిలీల నుంచి మినహాయించారు. అంధత్వం, ఆర్థోపెడిక్ సమస్య ఉన్న టీచర్లు బదిలీలకు దరఖాస్తు చేస్తే అదనపు పాయింట్లు కేటాయిస్తారు.

మాస్టర్ కీ TV

అసెంబ్లీ నియోజకవర్గాల

తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

# విజయవాడ లో బహుజన రాజ్యాధికారం కోసం వర్క్ షాప్ ను నిర్వహించిన ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...













(మొదటి పేజీ తరువాయి)

చార్ట్ వివరాలు...

అంబేద్కర్ టివి:

ఆప్షన్ 1 ఐదు సంవత్సరాల తరువాత మార్కెట్ వాల్యూ..ఆప్షన్ 2 ఐదు సంవత్సరాల తరువాత షేర్ విలువ రెట్టింపు...

డిపాజిట్ ల కొరకు:

ఏడు సంవత్సరాల తరువాత షేర్ విలువ రెట్టింపు...

ఫిక్స్ డ్ డిపాజిట్ ల కొరకు:

ఐదు సంవత్సరాల వరకు ప్రతీ యేటా 12 శాతం వడ్డీ ఏడు సంవత్సరాల తరువాత షేర్ విలువ రెట్టింపు...

డిబెంచర్:

2023 వ సంవత్సరానికి ప్రకటించాల్సి ఉంది...

పై నాలుగు స్కీం ల ద్వారా 15 లక్షల షేర్ / డిపాజిట్ ప్రతీ నెల సేకరించిన వారికి యాభై వేల రూపాయలు జీతంగా ఇవ్వనున్నట్లు అంబేద్కర్ టివి ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్స్ ఎ పి . స్టేట్ ఇంఛార్జి గూడూరు. సీతా మహాలక్ష్మి, నమ్మి అప్పారావు, గురజాల శ్రీనివాస్ రావు, పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల. రవికుమార్,పార్స్ నా యకులు బలరా0,ప్రసాద్, పిచ్చయ్య , రత్నశ్రీ , రాజు, రమేష్, శివ సుర్యనారాయణ, ప్రకాష్,వంశీ, కిరణ్, సరిత,స్టాలిన్, మరియమ్మ, సుధామాలతో పాటు పలువు రు బహుజన నాయకులు పాల్గొన్నారు.

# మాగంటి బాబు స్థానంలో.... కొత్తముఖం

ఏలూరు, డిసెంబర్ 18, :వచ్చే సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై క్లారిటీకి వస్తున్న చంద్రబాబు ఏలూరు లోక్‌సభ అభ్యర్థి విషయంలో కొంత స్పష్టతకు వచ్చినట్లే కనపడుతుంది. 2009 ఎన్నికల నుంచి వరుసగా ఇక్కడ టిడిపి తరఫున ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి మాగంటి బాబు పోటీ చేస్తూ వస్తున్నారు. 2009 - 2019లో ఓడిన మాగంటి 2014 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు. కాంగ్రెస్‌లో దెందులూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేసిన మాగంటి 2009 ఎన్నికలకు ముందు టిడిపిలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో కావూరు సాంబశివరావు చేతిలో ఓడిన మాగంటి 2014 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన తోట చంద్రశేఖర్ పై లక్షఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ంశ్రీబనీ ఖీవజీట - విషాదం.. ఆరుగురు సజీవదహనం ఇద్దరు కుమారులను కోల్పోవడంతో... ఇక గత ఎన్నికల్లో కోటగిరి శ్రీధర్ పై 1. 65 లక్షల ఓట్ల భారీ తేడాతో ఓడిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయాక



మూడేళ్లపాటు మాగంటి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మాగంటికి గత ఏడాది కాలంలో తన ఇద్దరు కుమారులను కోల్పోవడం వ్యక్తిగతంగా ఆయనకు పెద్ద లోటే అని చెప్పాలి. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా ఉన్న మాగంటి పెద్ద కుమారుడు రాంజీ, రెండో కుమారుడు రవీంద్రనాథ్ చౌదరి ఇద్దరు నెలల వ్యవధిలోనూ మృతిచెందారు. కుమారుల మరణంతో బాగా కుంగిపోయిన తర్వాత ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పేస్తారనే అందరూ అనుకున్నారు. అయితే గత ఐదారు నెలలుగా మాగంటి బాగా యాక్టివ్ అవ్వడంతో పాటు ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ కేడర్‌కు దగ్గరవుతున్నారు. పార్టీ కార్యకర్తలకు, కార్యక్రమాలకు సాయం చేస్తూ నిత్యం నియోజకవర్గంలో తిరుగుతూనే వస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏలూరు ఎంపీగా తానే పోటీ చేస్తానని ఆయనే బహిరంగ ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే పార్లమెంటు పరిధిలో బాబుకు వ్యతిరేకంగా కొందరు గ్రూపులు కడుతుంటే వారికి ఓపెన్‌గానే వార్నింగ్‌లు ఇస్తూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది నేనే.. అడ్డెవరు అన్నట్టుగా మాట్లాడుతున్నా.. మాగంటి విషయంలో చంద్రబాబు ఆలోచన మరోలా ఉంది. అయితే వయస్సు ప్రభావంతో మాగంటి గతంలో ఉన్నంత యాక్టివ్‌గా ఉండడం లేదు. ఇటు వచ్చే ఎన్నికల్లో ఆర్థిక అంశం కీలకం కావడంతో ఏలూరుకు సామాజికంగాను, ఆర్థికంగాను బలమైన అభ్యర్థి అవసరం అన్నదే చంద్రబాబు ఆలోచన. పార్టీ భవిష్యత్తు అవసరాలతో పాటు యువత, కొత్త నేతలకు ప్రాధాన్యం ఇచ్చే ఉద్దేశంతో చంద్రబాబు ఏలూరు నుంచి మాగంటిని తప్పించాలని దాదాపు డిసైడ్ అయిపోయారు. పార్టీ కేంద్ర కార్యాలయ నేతలు, సీనియర్ నేతల అంతర్గత చర్చల్లో ఈ విషయం బయటకు వచ్చింది. ఇటీవల ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు గా బాబు ఇష్యూను క్లోజ్ చేసేయమని ఓ మాజీ మంత్రికి సూచించినట్టు తెలిసింది. సదరు మాజీ మంత్రి మీరే ఈ విషయాన్ని మాగంటి దృష్టికి తీసుకువెళితే మంచిదని చెప్పారు. రేపో మాపో చంద్రబాబు మాగంటిని పిలిచి ఆయనకే ఈ విషయాన్ని చెప్పనున్నారు. బాబు అనుభవం, మచ్చలేని ఆయన రాజకీయ చరిత్ర నేపథ్యంలో ఆయన సేవలను పార్టీ కోసం వాడుకోవాలని కూడా చంద్రబాబు నిర్ణయించారు. బాబు ప్లేసులో కొత్త అభ్యర్థి ఎవరంటే...? మాగంటి పక్కన పెట్టేయడం దాదాపు ఖరారైపోయింది. ఆయన స్థానంలో వచ్చే ఎన్నికల్లో ఏలూరు లోక్‌సభ నుంచి టీడీపీ తరపున మాగంటి సమీప బంధువు కొమ్మారెడ్డి రాంబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. చంద్రబాబు కూడా ఆయన నాయకత్వంపై నమ్మకంతోనూ, ఇష్టంగా ఉన్నారు. ఇక గత ఎన్నికలకు ముందు కేంద్ర మాజీ మంత్రి బోళ్ల బుల్లిరామయ్య మనవడు బోళ్ల రాజీవ్ ఈ సీటు ఆశించారు. అయితే ఎన్నికల తర్వాత రాజీవ్ పూర్తిగా సైలెంట్ అయిపోవడంతో ఇప్పుడు ఆయన వైపు చాలా మంది జిల్లా పార్టీ నేతలు కూడా మొగ్గు చూపని పరిస్థితి. ఇక మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్‌రావు పేరు కూడా పరిశీలనలో ఉంది

# బ్రదర్ అనిల్ అసహనం ఎందుకో..?

విశాఖపట్టణం, డిసెంబర్ 17, :పక్క రాష్ట్రాల్లో పుట్టి ఉంటే బాగుండేదని బ్రదర్ అనిల్ విశాఖ జిల్లా భీమిలీలో క్రిస్మస్ ప్రార్థనల సందర్భంగా దైవవాక్యంలో భాగంగా వ్యాఖ్యానించిన అంశం వైరల్ అవుతోంది. ఓ ప్రధాన దినపత్రిక ఈ విషయాన్ని హైలెట్ చేసింది. దీంతో అసలు బ్రదర్ అనిల్ కుమార్ ఏం మాట్లాడారన్నదానిపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. ఆ పత్రిక ప్రకటించిన దాని ప్రకారం దైవ వాక్యం మధ్యలో ప్రతీ సారి పరోక్షంగా ప్రభుత్వంపై బ్రదర్ అనిల్ కుమార్ విమర్శలు గుప్పించారు. ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని పక్క రాష్ట్రంలో పుట్టి ఉండినా బాగుండేదని అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తమ స్వార్థం కోసం ప్రభుత్వాలు ఇచ్చే పథకాలపై ఆధారపడవద్దని ప్రార్థనలో పాల్గొన్న వారికి సూచించారు. ప్రజలను ఇలా వేధించే వారి విషయంలో దేవుడి పథకాలు వేరే ఉంటాయని కూడా హెచ్చరికలు చేయడం సంచలనంగా మారింది. ఇలా ప్రభుత్వాన్ని విమర్శించినప్పుడు ప్రార్థనలకు హాజరైన వారి నుంచి పెద్ద ఎత్తున స్పందన రావడం అందరిలోనూ ఆశ్చర్యం కలిగించింది. బ్రదర్ అనిల్ కుమార్.. వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల భర్త. షర్మిలకు, జగన్ మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. ఈ క్రమంలో బ్రదర్ అనిల్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అయితే బ్రదర్ అని ఏపీ ప్రభుత్వంవైఎస్ షర్మిల భర్త బ్రదర్ అనిల్ కుమార్ విజయవాడ, విశాఖల్లో క్రైస్తవ సంఘాలతో సమావేశం పెట్టి తనపై పార్టీ పెట్టాలనే ఒత్తిడి చాలా ఎక్కువగా ఉందని చెప్పుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఆయన ఏపీలో పలు చోట్ల సమావేశాలు నిర్వహించారు. ఆ సందర్భంగా కూడా ప్రభుత్వంప విమర్శలు చేశారు. క్రిస్టియన్ మైనారిటీలు చాలా సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అనిల్ తెలిపారు. జగన్ గెలుపు కోసం శ్రమించిన వారంతా ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. వారి సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. వాటిని తెలుసుకునేందుకు కొందరితో సమావేశమైనట్టు అప్పట్లో చెప్పారు. బ్రదర్ అనిల్ విమర్శలు కూడా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నాయి. ఆయనతో భేటీకి వచ్చిన నేతలు కూడా నేరుగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. తాము చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని.. వాటిని వివరించేందుకు జగన్ ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదని గోడు వెళ్లబోసుకున్నారు. ఆ తర్వాత ఏమయిందో కానీ.. ఆయన సైలెంట్ అయ్యారు. మళ్లీ ఇప్పుడు ఏపీలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ప్రార్థనా కూటములకు వచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. షర్మిల తెలంగాణలో రాజకీయ పార్టీ పెట్టి అక్కడే పని చేసుకుంటున్నారు. ఆమెకు తెలంగాణ రాజకీయాలు కన్నా ఏపీ రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని చాలా మంది సలహాలిస్తున్నారు. షర్మిల అంటే ఏపీలో రాజకీయాలు చేసుకోవాలన్న అభిప్రాయం ఎక్కువ మంది వ్యక్తం చేస్తున్నారు.

## ఆరుగురు మంత్రులకు వార్నింగ్

విజయవాడ, డిసెంబర్ 18, :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈరోజు నిర్వహించిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఆరుగురు మంత్రులు వెనకబడి ఉన్నారని తేల్చి చెప్పారు. వారు తమ పనితీరును మార్చుకోవాలని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదు నిమిషాలు వారితో మాట్లాడితే తిరిగి గెలిచే అవకాశాలున్నాయని చెప్పారు. పదహారు నెలల సమయం ఎన్నికలకు ఉందని, అన్ని ఇళ్లకు తిరిగి వారికి మనం ఉన్నామని భరోసా ఇస్తేనే తిరిగి విజయం సాధ్యమవుతుందని తెలిపారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఆరుగురు మంత్రులు తమ పనితీరును మెరుగు పర్చుకోవాలని కోరారు. ఆ ఆరుగురు మంత్రుల్లో బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, విడదల రజనీ, గుమ్మనూరి జయరాం, గుడివాడ అమరనాథ్, సీదిరి అప్పలరాజులు ఉన్నారు. వీరు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పూర్తిగా వెనకబడి ఉన్నారని జగన్ చెప్పారు. వీరితో పాటు 26 మంది ఎమ్మెల్యేల పేర్లను కూడా ఆయన సమావేశంలో బయటపెట్టారు. దీంతో మంత్రులు ఖచ్చితంగా పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందేనని జగన్ స్పష్టం చేసినట్లు తెలిసింది.

## గుజరాత్ ప్లాన్ అమలులో జగన్

విజయవాడ, డిసెంబర్ 18,:ప్రధాని మోదీ బాటలోనే ఏపీ సిఎం జగన్ వెళ్తున్నారా ? విపక్షాలన్నీ ఏకమైనా సింగిల్ గానే ఎన్నికల బరిలోకి వైఎస్ఆర్‌సీపీ అధినేత వెళ్లడం వెనక ఉన్న ధీమా ఏంటీ ? ఎన్నికల టైమ్ లో ఫిరాయింపు నేతలు ఎంతమంది ఉంటారు ? జగన్ స్ట్రాటజీ ఏంటన్నదిపైనే ప్రధాన చర్చ. ఏపీలో ఇంకా అసెంబ్లీ ఎన్నికలకు టైమ్ ఉన్నా ఇప్పుడే ఎన్నికలన్నట్లు వాతావరణం కనిపిస్తోంది. త్వరలోనే విపక్షాలన్నీ జనాల్లోకి వెళ్లేందుకు రెడీ అవుతున్నాయి.వారాహి రథయాత్ర ద్వారా జనసేన అధినేత, పాదయాత్ర ద్వారా టిడిపి యువనేత లోకేష్ ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో వైసీపీలోని అంతర్గత కుమ్ములాటలకు బ్రేక్ పెట్టేందుకు ఏపీ సిఎం జగన్ సిద్ధమయ్యారు. ఎన్నికలయుద్ధంలో ఎలా గెలవాలన్న దానిపైనా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంతో రానున్న ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ వైసీపీలో వర్గ పోరు రోజురోజుకి ఎక్కువైపోతోంది. ఏ జిల్లాలో చూసినా ఇదే తీరు. దీంతో జగన్ రంగంలోకి దిగక తప్పలేదు. జిల్లా సమీక్షల పేరుతో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ క్యాడర్ తో జగన్ భేటీ అవడంతో పాటు క్లాస్ తీసుకుంటున్నారన్న వార్తలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కుమ్ములాటలకు చెక్ పెట్టకపోతే మీ రాజకీయభవిష్యత్ కి చెక్ పెడతానని నిర్మొహమాటంగా నేతలకు చెప్పడమే కాదు పనితీరు సరిగ్గా లేకపోతే టిక్కెట్ ఆశించవద్దని ముందుగానే హెచ్చరిస్తున్నారట. అంతేకాదు ప్రజా సమస్యలపై ఫోకస్ చేయకుండా అవినీతికి పాల్పడితే చర్యలు త ప్పవని కూడా స్పష్టం చేశారట. వాలంటీర్ల వ్యవస్థతో ముందుకు సాగుతూ ఈ 16 నెలల పాటు ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలను తీర్చుస్తూ ఉంటే గెలుపు ఖాయమని చెప్పారట. వచ్చే ఎన్నికల్లో తన టార్గెట్ ప్రతిపక్షం లేకుండా చేయాలన్నదేనని స్పష్టం చేసిన జగన్ మీరు కూడా అదే కసితో పనిచేయాలని చెబుతూ పలు సూచనలు, సలహాలు ఇచ్చారట. జగన్ తీరుని చూసిన వాళ్లు ప్రధాని మోదీని గుర్తు చేసుకుంటున్నారట. గుజరాత్ ఎన్నికల్లో మోదీ-షాలు ఇదే వ్యూహాన్ని అమలు చేయడంతో భారీ మెజార్టీతో అధికారాన్ని అందుకున్నారు. 31 నియోజకవర్గాల్లో బీజేపీ బలహీనంగా ఉంది. ఎన్నికలకు ముందు ఆ నియోజకవర్గాలను గుర్తించి అక్కడి సమస్యలను తీర్చడంతో పాటు ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో గుజరాత్ లో మళ్లీ బీజేపీనే పాగా వేసింది. ఇప్పుడు జగన్ కూడా అదే రూట్లో వెళ్తూ మరోసారి అధికారాన్ని అందుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్యేల పనితీరుని బట్టే సీటు ఇస్తానని చెప్పడం, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వడం చేస్తున్నారు. ఇలా చేసుకుంటూ పోతే వచ్చే ఎన్నికల్లోనూ తిరిగి వైసీపీదే గెలుపు అని రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు. పథకాలు, సంక్షేమంతో పాటు వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించే అంశాలపై ఇప్పటికే జగన్ ఫోకస్ చేశారు. ప్రత్యేకహోదా, రాజధానిని మరిపించేలా ఆ మేనిఫెస్టో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో కూడా నవరత్నాలతో పాటు మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు పర్చమనే విషయాన్ని పదే పదే ప్రజలు వివరించాలని జగన్ థింక్ ట్యాంక్ నిర్ణయించిందంట. ప్రజలకు కావాలసిన అవసరాలు తీర్చుతున్న ప్రభుత్వం, పేదల ప్రభుత్వం, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమనే సంకేతాలను పంపించాలన్నదే జగన్ ఆలోచనగా తెలుస్తోంది. ఇదే ఫ్లో లో వెళ్తే 175 గ్యారెంటీ అనే నమ్మకంతో జగన్ అండ్ టీం ఉన్నట్లుగా అనిపిస్తోంది.

## గడప గడపకు కాకుండా పొలం పొలంకి వెళ్తే పంట నష్టాలు, కష్టాలు తెలుస్తాయి: సీపీఐ సీనియర్ నేత రామకృష్ణ

కర్నూలు: గడప గడపకు కాకుండా పొలం పొలంకి వెళ్తే పంట నష్టాలు, కష్టాలు తెలుస్తాయని సీపీఐ సీనియర్ నేత రామకృష్ణ అన్నారు. రైతాంగ సమస్యలపై సీపీఐ పోరాటం ఉధృతం చేస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో గ్రామాల్లో 4 సీపీఐ బృందాలు పాదయాత్ర చేస్తాయన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 6.25 లక్షల ఎకరాల్లో పత్తి సాగుచేస్తే 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. గుమ్మనూరు జయరాం మార్చి ఆఖరు వరకు హంద్రినీవాకి నీళ్లిస్తామన్నారు. డిసెంబర్ ఆఖరుకు నీళు నిలిపేస్తామని అధికారులు చెబుతున్నారని చెప్పారు. 20న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలలో వైసీపీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయని...నిజమో కాదో తేల్చాలని డిమాండ్ చేశారు. పంటలు దెబ్బతిన్నా.. సీఎం జగన్ బాగా పండుతున్నాయని అబద్ధాలు చెప్తున్నారని విమర్శించారు.

## బొల్లినేని జగన్నాథం అన్నదానం



ప్రజా పాలన న్యూస్ శ్రీకాళహస్తి తిరుపతి జిల్లా : జెకె స్టీల్ శ్రీకాళహస్తి అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు నిత్యం ప్రజా సేవలో ఉన్నారు ప్రతిరోజు 400 నుండి 500 మందికి అన్నదానం చేయడంతో పాటు ఏ ఆపద వచ్చినా కాళహస్తి నియోజకవర్గం లోని ప్రజలు అండగా ఉంటూ ప్రజలకు సమస్యలను తన సమస్యలుగా భావించి ముందుండి సమస్య పరిష్కారం కోసం ముందుంటారు నియోజకవర్గంలోని అనేక గ్రామాల ఆలయాలు నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తుంటారు నియోజకవర్గంలోని గ్రామాల్లోని ఏ కుటుంబంలో కైనా ఆపద వచ్చిన ముందు నేనున్నానంటూ మనో ధైర్యాన్నికల్పిస్తుంటాడు ఏ కుటుంబంలో ఏ ఆపద వచ్చినా ప్రజల అవసరాలు తీరుస్తూ సేవా కార్యక్రమాలు నీటి సౌకర్యం నుంచి ఆరోగ్య సమస్యలు వరకు ఆయన సహాయం చేస్తూ ఉంటాడు ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలో నిత్యాన్నదానం కి 400 నుంచి 500 మంది రోజు వచ్చి భోం చేస్తూ ఉంటారు అన్నదాన కార్యక్రమంలో శ్రామికులు నిత్యం పనిచేసే రోజు కులి వారు ఎంతో మందికి ఆకలి తీరుస్తూ వారి కుటుంబాలలో సంతోషాన్ని నింపుతున్నారుసేవా కార్యక్రమాలు మరెన్నో చేసి మన కుటుంబం కి భగవంతుడు అండగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు .

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు అందుబాటులో వైద్య సేవలు: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజాలకు ఎంతో మేలు చేస్తాయని, పలు పరీక్షలు ఉచితం గా చేయడం వలన ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వైయస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ ఆన్నారు. వైద్యం వ్యాపారం అయిన ప్రస్తుత రోజులలో లిజగ్గంపేట కు చెందిన కేర్ అండ్ క్యూర్ పోలీ క్లినిక్ వారు ఆధ్వర్యంలో ఇలా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడంలి వైద్య వృత్తి పట్ల ప్రజలకు నమ్మకం పెంచుతుందన్నారు. ఈ వైద్య శిబిరం ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీనివాసు ను, శిబిరం లో పాల్గొన్న వైద్యులను, సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీటీసీ ఆకుల శ్రీధర్, మరో ఎంపీటీసీ చెరుకూరి జయరాజు, నీలపల్లి అప్పారావు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్యూర్ అండ్ కేర్ పోలిక్లినిక్ వైద్యశాల ప్రారంభం



జగ్గంపేట లోని అంబేద్కర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యూర్ అండ్ కేర్ పోలిక్లినిక్ వైద్యశాలను ఆదివారం ప్రారంభించిన జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా చిన్నపిల్లల వైద్యులు రఘురాం, స్త్రీల వ్యాధుల నిపుణులు శారదాదేవి ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఉచితంగా మందులను ఉప సర్పంచ్ బండారు రాజా అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇటువంటి వైద్య సేవలు ఉపయుక్తం గా ఉంటాయన్నారు. ఇటువంటి వైద్యశాలను ఆవిష్కరించిన శ్రీను ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు బట్టు శ్రీను,చిట్టిమా ని సత్యనారాయణ, ఎంపిటిసి మెంబర్లు జయ రాజు,చిట్టి మాని తులసి, పార్టీ నాయకులు కాసు,బండారు నరేష్, కడితి లాజర్, రాజనాల లక్ష్మణ,ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు డిసెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి మం డల పరిధిలోని గోకరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో వి గ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శాసనసభ్యులు మొండితోక జగన్ వెూహన్ రావు పాల్గొని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు

## రేపటినుండి జగ్గంపేట మండలం జ్యోతుల నవీన్ పాదయాత్ర: జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 18: కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్ర జగ్గంపేట మండలంలో ఇర్రిపాకనుండి ఉదయం 9 గంటలకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్ర ప్రారంభం అవుతుందని జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ఎండగడుతూ మీకు మేమున్నామనే భరోసానిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడానికి జగ్గంపేట నియోజకవర్గం జ్యోతుల నవీన్ పాదయాత్ర నిర్వహిస్తున్నారని అందులో భాగంగా కిర్లంపూడి గండేపల్లి గోకవరం మండలాలు విజయవంతంగా పాదయాత్ర పూర్తి చేసుకుని 19వ తేదీ ఉదయం 9 గంటలకు జగ్గంపేట మండలం లో ఇర్రిపాక గ్రామం నుండి ప్రారంభమవుతుందన్నారు. కావున ఈ పాదయాత్రకు జగ్గంపేట నియోజకవర్గంలోని తెదేపా శ్రేణులంతా భారీగా తరలిరావాలని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలా టిడిపి ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, నియోజవర్గాల టిడిపి ఇన్చార్జిలు,మాజీ ఎంపీలు, టిడిపి ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్సీలు అనేక మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరవుతున్నారని తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో అసహనం

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి): వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో అసహనం వచ్చిందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక 21,23 వార్డులోని చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో డా.చదలవాడ పాల్గొన్నారు.ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని,ప్రభుత్వ ప్రజా వ్యవతిరేక విధానాలను ఆయన వివరించారు.అభివృద్ధి చేతకాని సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు.దోచుకోవడం,దాచుకోవడమే వైసీపీ పనిగా పెట్టుకుందని రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలని,వచ్చే ఎన్నికల్లే టీడీపీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌస్ పీరా,బుల్లెట్ బాషా,బాబు,పెద్ద,నాగేశ్వరావు,చిన్నబ్బాయి,పరమేశ్వరావు,మన్నన్ షరీఫ్,మీరవాలి,సైదవాలి,నాగవరవు ప్రసాద్,సైదవాలి,ఖలీల్,గుండాల నురేష్,శిఖనం అమర్,సంజీవరావు,అమర్,కడియం కోటి సుబ్బారావు,మబు,బాషా,నాగూర్,సలీం,బోస్,కావూరి శ్రీనివాస్రావు,రాఫీ,బొప్పాడి శ్రీను,అంకమ్మ చౌదరి,అంకమ్మ,హరి కృష్ణ,చింతిరాల బాలు,నాయుడు,గిద్దల వెంకటేశ్వర్లు మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం:నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి): క్రీస్తు బోధనలు ఆచరణీయమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.రొంపిచర్ల మండలంలో కొనకంచివారిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సెమీక్రిస్మస్ కేక్ ను కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ క్రీస్తు చెప్పిన విధంగా నీతి,నిజాయితీ కలిగిన వారు పాలకులుగా ఉండాలని అన్నారు.రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు.ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని ఎద్దేవా చేశారు.క్రీస్తు దయవలన వచ్చే క్రిస్మస్ పండుగ నాటికి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇక్కడ జరిగే సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు వెన్న బలకోటి రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి మనుకొండ శివప్రసాదరావు,మాజీ ఎంపీపీ మొండితోక రామారావు,గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు,గరికపాటి తాతయ్య మరియు పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,పాస్టర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించాలని ఎంపీ కృష్ణదేవరాయలు ని కోరిన ఎమ్మార్పీఎస్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి.): పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూచిపూడి సత్యం మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయల్ని కలిశారు.మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు లావు కృష్ణదేవరాయలుని కలిసి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంపీ కి వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంఎస్పి. నాయకులు. కూచిపూడి సత్యం మాదిగ, ఏటుకూరి విజయ్ మాదిగ, చలివేంద్ర మాదిగ. ,గుండాల నగేష్ మాదిగ., మక్కెన పుట్టయ్య మాదిగ. , కనుమూరి కోటేశ్వరరావు మాదిగ ,.హృదయ రాజు మాదిగ., కాకాని బాబు మాదిగ. , దావులూరి కుమార్ మాదిగ ,. జోజి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయుకులు. అద్దంకి బాబు మాదిగ., కోటి మాదిగ. ఎం ఎం ఎస్ మహిళా నాయకురాలు. వాణి మాదిగ. , కరుణా మాదిగ. తబిత మాదిగ. , శ్యామల మాదిగ. , నాగేంద్ర మాదిగ., జ్యోతి మాదిగ., అమూల్య మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు సంపాదన కాదు... పేషెంట్ కు జబ్బు తగ్గించి... మంచి వైద్యునిగా పేరు తెచ్చుకోవాలి: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి.డబ్బు సంపాదన కాదు పేషెంట్ కు జబ్బు తగ్గించి మంచి డాక్టర్ గా పేరు తెచ్చుకోవాలని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి అన్నారు. వేద హాస్పటల్ ఎండి డాక్టర్ డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్ రెడ్డి డాక్టర్ వెంకటలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. లినరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వేదా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు. హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో నూతనంగా కార్పొరేట్ హాస్పిటల్స్ వస్తున్నాయని అన్నారు . ప్రజలకు మంచి వైద్యం అందించి పేరు తెచ్చుకోవాలని కోరారు. పేదలు మధ్యతరగతి వారు వచ్చినప్పుడు ఫీజులోనూ ,ల్యాబ్ టెస్టుల్లోనూ రాయితీ కల్పించాలని డాక్టర్ కాంతి కుమార్ రెడ్డి ని కోరారు.పల్నాడు ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని ఆకాక్షించారు. డాక్టర్ క్రాంతి కుమార్ రెడ్డి పెద్ద హాస్పిటల్స్ లో వైద్య సేవలు అందించి నూతనంగా సొంతగా హాస్పిటల్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు .జనరల్ వైద్యంలో మంచి వైద్య సేవలు అందిస్తారని అన్నారు .పలనాడు లోనే మంచి వైద్యం ప్రజలకు అందించి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కొనసాని అంజిరెడ్డి , చంద్రకళ, నవు లూరి ముసలారెడ్డి, ప్రమీల, నరసరావుపేట డిఎస్పి బ్రహ్మారెడ్డి పిల్లి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 19, డిసెంబరు 2022

# సోషల్ మీడియా తమాషా!

ఇప్పుడొక తమాషా జరుగుతున్నదీ దేశంలో! అది రంగురంగుల తమాషా. అబద్ధాలకు వేషమేసి, అద్దాల తెరమీద తోలుబొమ్మల్లా ఆడించే తమాషా! చిత్రమైన చిత్రాలను మీద గుమ్మరించి, మనిషిని మాయజేసే తమాషా! కల్లబొల్లి కబుర్లన్నింటినీ సెల్‌ఫోన్లో కలబోసి మనసును కల్లోల పరిచే తమాషా! వ్యంగ్యం, హాస్యం, సెటైర్, స్కిట్, కార్టూన్ ఏదైనా కావచ్చు. కానీ అది బురదజల్లే తమాషా! ఈ తమాషా పేరు సోషల్ మీడియా! చేసే వాడికి, చూసే వాడికి ఇది తమాషానే కావచ్చు. కానీ ఈ తమాషా విలువ?ఎమ్మెల్యే, లేదా మంత్రి స్థాయిలో ఉండే ఒక నాయకుడు, కనీసం 15 నుంచి గరిష్ఠంగా 40 ఏండ్లు రాజకీయంగా రాత్రింబగళ్లు కష్టపడితే గానీ కెరీర్‌ను నిర్మించుకోలేడు. తనకంటూ ఒక ముద్రను సాధించుకోలేడు. ఇందుకు కులం, మతం, డబ్బు, స్థాయి, పార్టీలు, ప్రత్యర్థులు, వారి ఎత్తుగడల వంటి అనేక అడ్డుగోడల్ని, అవాంతరాలను దాటాల్సి ఉంటుంది. గట్టి పునాదితో మొదలుపెట్టి, బ్రిక్ బై బ్రిక్ తన వ్యక్తిత్వాన్ని ప్రజల ముందు ప్రదర్శించాల్సి ఉంటుంది. అందుబాటు అనే అగ్నిపరీక్షలో పాసవ్వాల్సి ఉంటుంది. కెరీర్‌ను సాధించుకోవడమే కష్టమైన పని అనుకుంటే, దాన్ని కాపాడుకోవడం, జనాదరణను పొందుతూ సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగడం ఇంకింత క్లిష్టమైన పని. ప్రజల వ్యక్తిగత ఆశలు, ఆకాంక్షలు పరిమితంగా, సమష్టి ప్రయోజనాలు ప్రధానంగా ఉన్న పాత రోజుల సంగతి పక్కనబెడితే, ఇప్పటి పరిస్థితుల్లో రాజకీయం 24 గంటల ఉద్యోగం. చావుకు, పెళ్లికి కూడా వెళ్లి తీరాల్సిందే. చదివింపులు సరేసరి. పని మీద ఇంటికొచ్చిన వాడిని అర్సుకోవాలి. పదో పరకో పర్సులో పెట్టాలి. అవసరమైతే ఫోన్లో అందుబాటులో ఉండాలి. 'నా బిడ్డ శారీ ఫంక్షన్‌కు రమ్మంటే రాలేదు కదా. ఫోన్ చేస్తే కూడా ఎత్తలేదు కదా. యాడికి పోతవో చూస్త! ఎన్నికలప్పు డు ఓట్ల కోసం రావా? అప్పుడు జెప్త' ఇదీ ఒక ఔత్సాహిక ఎమ్మెల్యే అభ్యర్థిని ఒక ఓటరు బెదిరించిన తీరు. అసలే ప్రజా జీవితం భరించలేనంత ఒత్తిడిగా మారిన ఈ తరుణంలో, సోషల్ మీడియా రాజకీయాన్ని మరింత భ్రష్టు పట్టిస్తున్నది.సోషల్‌మీడియాలో కామన్ కాన్సెప్ట్ ఒకటే. 'అద్దాల మేడలో ఉన్నవాడిపై రాళ్లు విసురుతా కాస్కో, చేతనైతే ఆపో్క! తెల్లబట్టలు వేసుకున్న వాడిపై బురదజల్లుతా రోజూ కడుక్కో, వివరణ ఇచ్చుకో! బట్టగాల్చి నీ మీద వేస్తా.. కాల్చుకో, మసి పూస్కో' ఇదీ పరిస్థితి! అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడాఅడ్డగోలు పనులకు మాత్రమే వాడగల అద్భుతమైన జ్ఞానం సంపాదించిన మనం, కనుగొన్న వికృత విజ్ఞానమే ఈ సోషల్‌మీడియా.నిజంతో సంబంధం లేదు. పరిశోధించాల్సిన పని లేదు. ఆధారం అక్కర్లేదు. రుజువు చూపాల్సిన అవసరం లేదు. సాక్ష్యాలతో సంబంధమే లేదు. ఏ నియమమూ లేదు. నిబంధన అంతకంటే వర్తించదు. నీ తలలోకి ఒక అయిడియా వచ్చిందా.. చాలు! దానికిన్ని రంగులద్ది, బొమ్మలు దించి, సినిమా క్లిప్పింగులు కలిపి, మసాలా దట్టించి, వెకిలిమొకిలి డబ్బింగ్ యాడ్ చేసి, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఒకటి తగిలించి జనం మీదికి వదిలేయడమే!'ఎవనికి పుట్టిన బిడ్డరా ఎక్కెక్కి ఏడ్చిందన్నట్టు..' దొంగ పేర్లు, ఫేక్ ఐడీలు, ఊరు పేరు లేని పోస్టింగులతో సోషల్‌మీడియా అడ్డూ అదుపు లేకుండా వ్యాప్తి చెందుతూ ఉంటుంది. అంతమాత్రాన ఇదేదో ఆషామాషీ పిల్లలాట కాదు. దీనివెనక వందల కోట్ల రూపాయల దందా దాగి ఉంది. పోలీసులు, అత్యాధునిక టెక్నాలజీ సైతం వెంటనే కనిపెట్టలేని పెద్ద నెట్‌వర్క్ ఉంది. 'సోషల్‌మీడియా గురు' వ్యూహకర్తలు స్కీములు రచిస్తున్నారు. రాజకీయ పార్టీలు వందల కోట్లు గుప్పించి ఈ వ్యవస్థను, ఆ వ్యక్తులను పోషిస్తున్నాయి. ఐఐటీ- ఐఐఎం గ్రాడ్యుయేట్లు మొదలుకుని పెద్దగా చదువుకోని యువతీ యువకులు, వక్రమార్గంలో ఆలోచించే చిల్లర మూకలు, అల్లరి మూకలు కలసి ఈ థర్డ్‌రేట్ క్రియేటివిటీలో భాగస్వాములు. ఏ శిక్షణా ఉండదు. పాత్రికేయ విలువలు తెల్వవు. విలువలంటే లెక్కలేదు. ఒక్కొక్కరికీ కోట్ల రూపాయల్లో ప్యాకేజీలు, లక్షల రూపాయల్లో జీతాలు. అబద్ధాన్ని ఎంత వల్గర్‌గా, ఎంత చీప్‌గా, ఎంత నిస్సిగ్గుగా, ఎంత అసభ్యంగా చెప్పగలుగుతావన్నదే స్కిల్‌కు పారామీటర్. ఇందులో ప్రధానంగా ఐదు దశలున్నాయి. 1.తప్పుడు (ఫేక్) అంశాలను రకరకాల రూపాల్లో ప్రచారంలో పెట్టడం 2. ఫొటోలను, వీడియోలను, డాక్యుమెంట్లను మార్ఫింగ్ చేసి నిజం అనిపించేలా వదలడం 3. ఒక నాయకుడి వ్యక్తిత్వం హననమయ్యేలా బ్రాండింగ్ చేయడం (పప్పులా) 4. నిజాలకు మసిబూసి అబద్ధాన్ని పదేపదే చూపించడం, వినిపించడం 5. పస ఉన్న అంశాలు చర్చలోకి, వెలుగులోకి రాకుండా వ్యక్తిగత అలవాట్లను, వేరే అంశాలను ప్రముఖంగా తెరపైన ఉంచడం. సత్యం చెప్పులు తొడుక్కునే లోపు, అబద్ధం ప్రపంచ ప్రదక్షిణ చేసి వస్తుందని సామెత. నిజం నిలకడ మీద తెలుస్తుంది. కానీ ఆలోపు సమాజానికి జరిగే నష్టమెంత? ఆ వ్యక్తికి, వ్యక్తిత్వానికి కలిగే కష్టమెంత? రాజకీయ నాయకుడైనంత మాత్రాన అతనికి పరువుండదా? కుటుంబం ఉండదా? మనసుండదా? మనం ఏది పడితే అది రాయడానికి అతడేమైనా ఆటవస్తువా?'అసలే కోతి, ఆపై కల్లు తాగిందన్నట్టు' అసలే అ-రాజకీయం, దానికి ఈ సోషల్ మీడియా తోడైంది. ఎవడు ఎక్కువ ఫేక్ క్లిప్పులు తయారు చేసి జనం మీద జల్లితే వాడిదే గెలుపన్నట్టుగా మారుతున్నది. 2014కు ముందు రాజకీయ ప్రయోజనాల కోసం గుజరాత్‌లో మొదలుపెట్టిన ఈ దందా, టెక్నాలజీ, ఇంటర్నెట్, సెల్‌ఫోన్ల విస్తృతితో పాటే దేశవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్నది. విలువల పార్టీలు, వందేండ్ల వయసున్న పార్టీలు దీనికి మహారాజ పోషకులు. వాటి దుర్మార్గాన్ని ఎదుర్కొనడానికి మిగిలిన పార్టీలు కూడా ఈ బాట పట్టక తప్పని అనివార్య పరిస్థితి! ఈ సోషల్‌మీడియాకు ఎలాంటి కట్టడీ లేదు. ఏది చేయాలో ఏది చేయకూడదో చెప్పే నియంత్రణ వ్యవస్థ లేదు. అదుపుతప్పితే అడిగే నాథుడు లేడు. చర్యలు తీసుకునే చట్టం లేదు. జవాబుదారీతనం లేదు. బాధ్యులను జైలుకు పంపేందుకు కఠినమైన సెక్షన్లు లేవు. పత్రికలు రాయడానికి, టీవీల్లో పలకడానికి ఇబ్బంది పడే పదాలు కూడా సోషల్‌మీడియా పేరుతో విచ్చలవిడిగా వస్తున్నాయి. వ్యక్తిగత అలవాట్లను ప్రధానం చేసి, నాయకత్వ లక్షణాలను చిన్నచూపు చూసే అవలక్షణం సోషల్ మీడియా ప్రచారంలోని మరో ప్రధానాంశం. కుటుంబాలను, కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి వారిని ఆవేదనకు, ఆత్మరక్షణకు లోను చేయడం మరో ముఖ్యాంశం. సమకాలీన సామాజిక, నైతిక విలువలేవీ సోషల్‌మీడియాకు పట్టవు. మర్యాద పాటించాలన్న ఇంగితం దానికి ఉండదు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త చట్టాలు తెచ్చి కట్టడి చేయాల్సిన కేంద్ర పెద్దలే రాజకీయ ప్రయోజనాల కోసం ఈ దుర్మార్గాన్ని ప్రోత్సహిస్తున్నపుడు పోలీసులు మాత్రం ఏం చేయగలరు? 'ఫేక్ అయినా సరే.. వ్యాప్తి చేయడమే ముఖ్యం. ఎలా గెలిచామన్నది ప్రధానం కాదుబీ ఎన్నికల్లో గెలిచామా లేదా అన్నదే ముఖ్యం' అని యువతకు మీటింగులు పెట్టి సందేశాలిస్తున్నప్పుడు ఏమని సర్ది చెప్పుకోగలం? మనది మనం చెప్పుకోవడానికి ఏదీ లేక, ఎదుటివారి మీద బురదజల్లడం నేటి వ్యూహం. జీవితంలో దాపరికం ఉండనిదెవరికి? వ్యక్తిగతం లేనిదెవరికి? ఒక పార్టీకి, నాయకుడికి వ్యతిరేకంగా వచ్చే ప్రచారమేమో క్షణాల్లో మాయమవుతుంది. మరి కొందరి మీద నిందలేమో పుంఖానుపుంఖాలుగా వ్యాప్తి అవుతుంటాయి.

# బౌద్ధ ధర్మం, బహుజన బాంధవులు!



నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. విశ్వవిఖ్యాత నట సౌర్వభౌముడుగా కొనియాడబడిన ఎన్టిఆర్ కృష్ణుడు, రాముడు పాత్రలలో కనిపించినప్పుడు, ఆ పౌరాణిక మహా పురుషులు ఎన్టి రామారావు లానే ఉండి ఉంటారని జనసామాన్యం విశ్వసించింది. అశేష ప్రజలు ఆయన చిత్ర పటాలను ఆధ్యాత్మిక అమృతంతో అభిషేకించి, పూజించిన సందర్భాలు కోకొల్లలు. ఒక రాజకీయ పార్టీని స్థాపించి, అతి కొద్ది సమయంలోనే అధికారాన్ని కైవసం చేసుకున్న అనితర సాధ్యుడు రామారావు. ఇది దేశ చరిత్రలోనే అపూర్వం. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడి, తెలుగు'వాడి' ప్రశస్తిని దశదిశలా చాటిన అవిస్మరణీయ నాయకుడు.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ సభలో 25, నవంబర్ 1949న వెలువరించిన చరిత్రాత్మక ప్రసంగంలో ఐరిష్ దేశభక్తుడు డేనియల్ ఒ కాన్నెల్ను ఉటంకిస్తూ మూడు హెచ్చరికలు చేశారు. అవి: తన ఆత్మగౌరవానికి భంగకరంగా ఏ మనిషీ కృతజ్ఞుడుగా ఉండలేడుబీ తన శీలానికి భంగం కలిగేలా ఏ స్త్రీ కృతజ్ఞురాలుగా ఉండలేదుబీ తన స్వాతంత్ర్యానికి భంగం కలిగేలా, ఏ దేశమూ కృతజ్ఞతగా ఉండలేదు'. తెలుగు ప్రజల ఆత్మ గౌరవ బావుటాను ఎగురవేయడంలో ఎన్టి రామారావు చూపిన ధైర్య సాహసాలు ఆ మాటల స్ఫూర్తిని నిండుగా ప్రతిబింబిస్తున్నాయి. 1980వ దశకం తుది నాళ్లలో కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో రామారావు ప్రశస్త పాత్ర నిర్వహించారు.హైదరాబాదు నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ మధ్యలో ప్రపంచంలోనే ఎత్తైన గౌతమ బుద్ధుని ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించడంలో ఎన్టి రామారావు చూపిన శ్రద్ధాసక్తులు విశేషమైనవి. ఎన్నో అవాంతరాలను అధిగమించి ప్రతిష్ఠించిన ఆ విగ్రహం ఎన్టిఆర్ ఆలోచనా విధానాన్ని ఆవిష్కరించిందనడం సత్య దూరం కాదు. ఆయనను సన్నిహితంగా గమనించిన వారికి ఈ విషయం బాగా అర్థమయింది. సామాజిక న్యాయం అవసరమని, మత సంకుచితత్వం, మూఢవిశ్వాసాలకు తాను వ్యతిరేకమని ఆయన ఎన్నో సందర్భాలలో చెప్పారు. వెనుకబడిన కులాల రాజకీయ అభ్యుదయానికి రామారావు ఇతోధిక ప్రోత్సాహమందించారు. అనేకమంది బీసీ నాయకులను ప్రోత్సహించి ఎంఎల్‌ఏలు, ఎంపీలుగా గెలిపించారు. తన సినిమా జీవితంలో కూడా అణగారిన వర్గాల వారి అభ్యున్నతి గురించి ఆయన విశేషంగా పట్టించుకున్నారు. కుల వివక్ష పట్ల తన వ్యతిరేకతను ప్రతిబింబించే విధంగా సన్నివేశాలు ఎన్నిటినో తన సినిమాలలో సృష్టించారు. సమ ధర్మ భావనను ఎలుగెత్తుతూ బుద్ధుని విగ్రహం హుస్సేన్ సాగర్లో సుస్థిరంగా నిలబడి ఉంది. మన దేశంలో పుష్యమిత్ర శుంగ కాలం నుంచి ముస్లింల దండయాత్రల దాకా బౌద్ధమతం దాడులు, విధ్వంసాలకు గురయింది. ఇటీవలికాలంలో ఆఫ్ఘానిస్తాన్లో మతఛాందస వాదులు చరిత్రాత్మక బమియాన్ బుద్ధ ప్రతిమను నేలమట్టం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే విగ్రహ విధ్వంసం ఆలోచనలను అడ్డుకోగలుగుతుందా? బౌద్ధం వెలుగొందుతోంది, వ్యాపిస్తోంది. బుద్ధుని బోధనలో కనీసం ఒక్క అణువునైనా స్వీకరిస్తే సమతా సిద్ధాంతాన్ని ఆచరించగలుగుతామని రుజువయింది. డాక్టర్ అంబేద్కర్ కుల వివక్ష కాటుకు గురైనా మహోన్నతుడుగా ఎదిగిన ఉదాత్తుడు. బాల్య యవ్వనాలలోనే కాదు, భారత రాజ్యాంగాన్ని రచించిన తరువాత కూడా ఆయన వివక్షలకు, విమర్శలకు గురయ్యారు. అయినా బౌద్ధ స్ఫూర్తి పరిఢవిల్లే విధంగా 'ఫ్రెటర్నిటీ' (సౌభ్రాతృత్వం) అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో ఆయన చేర్చారు. రాజ్యాంగ నిర్మాణ సభలో జవహర్ లాల్ నెహ్రూ 13, డిసెంబర్ 1946న లక్ష్యాలు, ఉద్దేశాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇదే రాజ్యాంగ పీఠికగా రూపొందింది. అందులో స్వేచ్ఛ (లిబర్టీ), సమానత్వం (ఈక్వాలిటీ) అనే మాటలు మాత్రమే ఉన్నాయి. అయితే అంబేద్కర్ హృదయానికి దగ్గరైన 'సౌభ్రాతృత్వం' అనే మాట లేదు. ఎన్నో చర్చోపచర్చల తరువాత రాజ్యాంగసభ సభ్యులను మెప్పించి, ఒప్పించి ఫిబ్రవరి 21, 1948న డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా తీర్మానాన్ని అధ్యక్షులవారికి అందించేముందు 'సౌభ్రాతృత్వం' అనే మాటను చేర్చారు.రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వంతో పాటు సౌభ్రాతృత్వం అనే మాట కూడా ఉండితీరాలని అంబేద్కర్ భావించారు. సౌభ్రాతృత్వం లేకపోతే స్వేచ్ఛ, సమానత్వం సరిగ్గా మనజాలవని, ఆ భావమే అన్నిటికీ మూలమని ఎన్నో సందర్భాలలో చర్చలు జరిగాయి. ఇంద్ర స్వాహ్ని వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో మండల్ కమీషన్ సిఫారసులను అమలుజేయడంలో వెనుకబడ్డ తరగతుల వారికి రిజర్వేషన్లు అవసరమనే తీర్పును 'సౌభ్రాతృత్వం' భావన ఆధారంగానే సుప్రీంకోర్టు ఇచ్చింది. అంతేకాకుండా దీని ఆధారంగానే సమసమాజ స్థాపన జరుగుతుందని కూడా పేర్కొన్నది. అదేవిధంగా ఎస్ఆర్ బొమ్మయ్ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో సెక్యులరిజాన్ని పటిష్ఠం చేయడానికి ఈ భావన తొలిమెట్టు అని వ్యాఖ్యానించారు. ఈ పదం ఫ్రెంచ్ విప్లవ నినాదాల్లో ఒకటని, దాన్నే అంబేద్కర్ తీసుకున్నారనే విమర్శలు వస్తే ఆనాడు వారు ఉపయోగించిన సందర్భం వేరని, తాను బుద్ధుడు చెప్పిన 'మైత్రి' నుంచి 'సౌభ్రాతృత్వం' అనే భావనను తీసుకున్నానని అంబేద్కర్ స్పష్టం చేశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బౌద్ధ ధర్మం రాజ్యాంగ రూపంలో పునర్జీవితమయిందనడం సత్యదూరం కాదు. అందుకే అశోకచక్రాన్ని, ఇసుకరాయి మీద చెక్కబడ్డ సింహాల గుర్తులను మన జాతీయ చిహ్నాలుగా స్వీకరించడం జరిగింది. అశోకచక్రం 24 శలాకాలతో నిర్మితమై 24 గంటల కాలాన్ని, గమనాన్ని తెలుపుతుంది. రెపరెపలాడే మన మువ్వన్నెల జెండా మనకు గర్వకారణంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అశోక ధర్మచక్రంలో ఉన్న 24 శలాకాలు 24 జీవిత మౌలిక విలువలను బోధిస్తాయి, వాటిని పాఠ్యాంశాలలో చేర్చి పిల్లలకు నేర్పించడం అత్యవసరమనిపిస్తుంది.

హిందువులు పండుగ రోజుల్లోనే కాకుండా వారంలో దాదాపు ప్రతిరోజును ఏదో ఒక దేవుని పేరు మీద భక్తి శ్రద్ధలతో గడుపుతారు. ఉపవాసాలూ ఉంటారు. అయితే బుద్ధునికి సంబంధించిన రోజుగా సాధారణంగా ఏ ఒక్క దినాన్ని పాటించరు. హుస్సేన్ సాగర్లో బుద్ధ ప్రతిమ ప్రతిష్ఠాపన ద్వారా ప్రతిరోజూ బుద్ధుని రోజే అనే భావనను ఎన్టి రామారావు కలిగించారు. నీటి మధ్యన ఉన్న బుద్ధ భగవానుని విగ్రహం రాత్రింబవళ్ళు దేదీవ్యమానంగా వెలుగుతుంది. రోజూ లక్షలమంది ఆ ప్రతిమను వీక్షిస్తున్నారు. బుద్ధ స్ఫూర్తితోనే అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ఎన్టి రామారావుకి కూడా బుద్ధుడు స్ఫూర్తి ప్రదాత కాబట్టి ఆయన ప్రభుత్వం తీసుకున్న కొన్ని విధానపరమైన నిర్ణయాలలో బౌద్ధ 'మైత్రి' భావన ప్రతిబింబించింది. నిజానికి ఎన్టిఆర్ తలుచుకుంటే హుస్సేన్ సాగర్లో జిబ్రాల్టర్ రాక్ పైన ఏ విగ్రహాన్ని అయినా ప్రతిష్ఠించగలిగేవారు. బహుశా, ప్రజలు కూడా అంగీకరించేవారు. అయితే గౌతమ బుద్ధుని ఆలోచనా విధానం ఆయనను అత్యధికంగా ప్రభావితం చేసిందనడానికి ఆ ప్రతిమే నిండు నిదర్శనం.

# మహిళల హక్కులూ... మానవ హక్కులే

అనేకమంది సంఘ సంస్కర్తల ప్రభావం వల్ల జాతీయ ఉద్యమాల్లోనూ, రాజకీయ ఉద్యమాల్లోనూ పాల్గొని మహిళా శక్తిని నిరూపించారు. ఆనాటి స్వాతంత్రోద్యమంలో అసమానమైన తెగువ చూపించారు. స్త్రీలకు ఓటుహక్కు కావాలంటూ చేసిన పోరాటాలు చారిత్రికంగా చెప్పుకోదగినవి. స్త్రీల హక్కుల కోసం ఉద్యమాలు నిర్మించారు. వివాహం, విడాకులు, ఆస్తి హక్కుల కోసం, 22 గంటలు ఫ్యాక్టరీలో పనిచేసిన దుర్మార్గపు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి పని గంటలు తగ్గించుకున్నారు. ఆయా దేశాల్లో అణచివేతకు లోనైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా మానవ హక్కులను ఆయా దేశాలు రాజ్యాంగబద్ధంగా రూపొందించాయి. భారత దేశపు మహిళల్లో ఇప్పుడు విద్య సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రసార మాధ్యమం, కళా, సాంస్కృతిక, సేవా విభాగాలలోనూ, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక తదితర కార్యకలాపాలన్నింటా జోక్యం పెరిగింది. భారతీయ మహిళలందరికీ సమానత్వం, వివక్ష లేకుండడం, సమానావకాశాలు కల్పించడం, సమాన పనికి సమాన వేతనం, పిల్లలకు ప్రత్యేక నిబంధనలు అనుమతించటం, మహిళల గౌరవానికి కలిగించే ఆచారాలను లేకుండా చేయడం, పనిలో న్యాయపరమైన పరిస్థితుల్లో రక్షణ కల్పించటం, ప్రసూతి సమయంలో ఉపశమనానికి, మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం సదుపాయాలను అనుమతించటం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. 1970 తరువాత మహిళా ఉద్యమాలు విస్తృతంగా పుంజుకున్నాయి. ఆనాడు మధురలో జరిగిన అత్యాచార జాతీయస్థాయిలోనే మొట్టమొదటి అంశంగా ముందుకు వచ్చింది. బాలికపై అత్యాచారం చేసిన పోలీసులను నిర్దోషులుగా విడిచిపెట్టిన వారిని ముద్దాయిలుగా నిలబెట్టడానికి 1979-80 సంవత్సరాల్లో చేపట్టిన నిరసనలు జాతీయ స్థాయిలో బహుళ వ్యాప్తి చెందాయి. దీనితో ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో నేర విచారణ స్మృతి, భారత శిక్షా స్మృతిలో గల సాక్ష్యం చట్టానికి సవరణలు చేయడం, పోలీసుల ఆధీనంలో అత్యాచారమనేది కూడా ఒక శ్రేణిగా ప్రవేశపెట్టడం జరిగింది.ఆడశిశువుల హత్యలు, లింగ వివక్ష, స్త్రీ ఆరోగ్యం, ఆడ శిశువుల హత్యలు, లింగ వివక్ష స్త్రీ ఆరోగ్యం, మహిళా అక్షరాస్యత వంటి అంశాల్లో మహిళా ఉద్యమాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. స్త్రీలపై తరచుగా జరిగే హింసాత్మక ఘటనలతో ఆంధ్రప్రదేశ్ ,హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఒరిస్సా, మధ్యప్రదేశ్ ...ఇలా మరికొన్ని రాష్ట్రాల్లో మద్య వ్యతిరేక ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. మహిళా హక్కులకోసం ఉద్యమాలు విస్తృతమైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2009లో సాధికారత సంవత్సరంగా ప్రకటించి ..అప్పటినుండి ప్రతి ఏటా అమలు చేస్తున్నారు. వృద్ధులకు పెన్షన్, 2005లో గృహ హింస నిరోధక చట్టం వంటివి మహిళా ఉద్యమాలు సాధించాయి. సమస్య ఏమంటే... భారత రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన కల్పించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవడం లేదు. వాటి గురించి తెలియని మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి హక్కులను కాలరాస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

ప్రధానంగా 12 హక్కులు చెప్పుకోదగినవి

1. వారసత్వంలో సమాన వాటా హక్కు( హిందూ వారసత్వ చట్టం 1995)
2. భ్రూణ హత్యల నిరోధక హక్కు ( లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994
3. గృహ హింస నిరోధక హక్కు ( గృహ హింస నిరోధక చట్టం 2005)
4. ప్రసూతి ప్రయోజనాల హక్కు( ప్రసూతి ప్రయోజనాల హక్కు 1961)
5. న్యాయ సహాయ హక్కు ( లీగల్ సర్వీస్ అథారిటీ 1987 సెక్షన్ 12)
6. గోప్యత హక్కు ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 12)
7. ఆన్లైన్లో ఫిర్యాదుల హక్కు ( జీరో ఎఫ్ ఐ ఆర్ )
8. అరెస్టు కాకుండా ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 46)
9. పోలీసు స్టేషన్ కి వెళ్లకుండా ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 160)
10. సమాన వేతన హక్కు ( ఈక్వల్ రెమ్యునరేషన్ చట్టం 1976)
11. పని ప్రదేశాల్లో వేధింపుల అడ్డుకట్ట ( లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013)
12. పేరు చెప్పకుండా వుండే హక్కు ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 228 ఎ)

ఇన్ని హక్కులు రాజ్యాంగం కల్పించినా సమాజంలో స్త్రీల పరిస్థితులు అధ్వానంగానే ఉన్నాయి.

మహిళా సాధికారత ఎక్కడ : మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి పాలకులకు ఏ మాత్రమూ ఇష్టం లేదు. పురుషులకు సీట్ల సంఖ్య తగ్గిపోతుందని. ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా ఇదే వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. 545 స్థానాలున్న లోక్‌సభలో 60 మంది మాత్రమే మహిళలున్నారు. 33 శాతం రిజర్వేషన్ అమలుకు తూట్లు పొడుస్తున్నారు.తగ్గుతున్న మహిళల సంఖ్య : యునైటెడ్ నేషన్ పాపులేషన్ ఫండ్, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 2020 నివేదిక ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షల వల్ల కనుమరుగైన వారు మొత్తం సంఖ్యలో 2/3 వ వంతు కాగా, 2013 -17 మధ్య మనదేశంలో ప్రసవ సమయానికి 4 లక్షల 60 వేల మంది బాలికలు అంతరించారు. 2055 నాటికి ఇది గరిష్ట స్థాయిలో ఉంటుందని, ఈ అసమానత తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. జీవించే ప్రాథమిక హక్కును వారు కోల్పోతున్నారు.అమలుకాని కనీస చట్టం : అసంఘటిత రంగంలో దాదాపుగా 94 శాతం మహిళలు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనం గానీ, సమాన పనికి సమాన వేతనం గానీ అమలు జరగడం లేదు. మహిళలే పోషిస్తున్న కుటుంబాలు 2.69 కోట్లు దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అయితే 30 లక్షలకు పైగా ఉన్నాయి. కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల పోషకాహారం సరిగ్గా అందక 48 శాతం శ్రామిక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రతి ఏటా లక్షల మంది మరణిస్తున్నారు. ఈ దుర్భర జీవనానికి కారణమైన విధానాలు హక్కులను హరిస్తున్నాయి.

విద్యా హక్కును కోల్పోతున్న బాలికలు : రాజ్యాంగంలో విద్యా హక్కును కల్పించారు. అయితే ఆ హక్కులు కూడా నూతన విద్యా విధానం పేరుతో తెచ్చిన సంస్కరణలతో ఈరోజు కోల్పోయే స్థితిలో ఉన్నారు. ఇది బాలల పాలిట శాపంగా మారింది. పాఠశాలల మూసివేత, దూర ప్రాంతాల నుండి బడికి వెళ్లవలసి రావడంతో డ్రాప్‌ఔట్స్ పెరుగుతారు.

## మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



వత్సవాయి డిసెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధిమం డల పరిధిలోని కంభంపాడు గ్రామంలో సొసైటీ ఆఫీస్ నందు ప్రశాంతి హాస్పటల్ టీమ్ వారిచే మాతృభూమి సేవా సొసైటీ మరియు శ్రీ వాసవీ మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబి రంను టీడీపీ జాతీయ కోశాధికారి నియోజకవర్గం తె లుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాత య్యస్థానిక తె.దే.పా నేతలతో కలిసి పాల్గొని ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించారుఈ కార్యక్రమంలో వ త్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వ డ్లమూడి రాంబాబు, నంబూరి శ్రీనివాసరావు,ఉయ్య రి అప్పారావు, చావా శాంతిబాబు, చెరుకూరి రమేష్, గుంటి దాసు, బొల్లా వెంకటేశ్వరరావు, గుర్రం రామారా వు మరియు అతృభూమి సేవ సొసైటీ సభ్యులు, ప్ర శాంతి హాస్పటల్ బృందం పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో 60 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: మండల కేంద్రమైన కిర్లంపూడిలో సుమారు 60 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవనానికి ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు,ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు భూమిపూజ చేసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులతో ఆధునిక సదుపాయాలతో పోలీస్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.అలాగే పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి సహకరించిన ఎంపీ గీత ఎమ్మెల్యే చంటిబాబుతో పాటు స్థానిక నాయకులని ఎస్పీ అభినందించారు.ఎంపీ వంగా గీత,ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలకమైన పోలీసు యంత్రాంగానికి కిర్లంపూడిలో తమ వైసీపీ ప్రభుత్వం హయాంలో శాశ్వత భవనం నిర్మించడం గర్వంగా ఉందన్నారు.కరోనా విపత్కర సమయంలో పోలీసులు చేసిన సేవలు ప్రశంసనీయమని వారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పీ సుంకర మురళీ మోహన్,సీఐ సూరి అప్పారావు,ఎస్సై బి.తిరుపతిలతో పాటు ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ, సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు,వైస్సార్సీపీ నాయకులు చదలవాడ బాబీ, పెంటకోట నాగబాబు,దోమాల గంగాధర్,పాఠంశెట్టి కృష్ణమూర్తి, బొడ్డేటి గణపతి, ఒమ్మి రఘురామ్, జనపురెడ్డి బాబు,భూపాలపట్నం ప్రసాద్,మండల సర్పంచులు, ఎంపీటీసీలు,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు,ఇతర ప్రజాప్రతినిధులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నందు తొర్రగుంటపాలెం కు చెందిన రామకృష్ణ, పూర్ణ చంద్రరావు, కృప,రాజా అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యు లు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.

## మానవాళికి యేసుక్రీస్తు జననం ఒక గొప్ప వరం



ప్రజాపాలన ప్రతినిధి చీరాల : మానవాళికి యేసుక్రీస్తు జననం ఒక గొప్ప వరమని అటువంటి వరప్రదాత యొక్క జన్మదినాన్ని క్రిస్మస్ పండుగగా జరుపుకోవడం మన జన్మకు సార్ధకతను కలిగిస్తుందని అలాగే ఆయనలా ప్రేమ కలిగి ఒకరిని ఒకరు క్షమించే గుణం కలిగి ఉ ండాలని " ప్రేమ నర్సింగ్ హోమ్ " అధినేత డా " ఐ. బాబురావు అన్నారు. చీరాల ఉజిలీపేట జెరూసలేం చర్చ్ లో పాస్టర్ దేవసహాయం అధ్యక్షతన జరిగినటువంటి క్రిస్మస్ సంబరాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యడం. రవిశంకర్, ఎస్.ఎమ్.ఎల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్పరాజ్ , కౌన్సిలర్ ఎస్. సత్యానందం , సంఘ పెద్దలు, సంఘ యూత్ మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 నాటికి ఆధార్ కార్డు సంబంధించి మార్పులు చేర్పులు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో డిసెంబర్ 31 వ తారీకు లోపు ఆధార్ కార్డుకు సంబంధించి మార్పులు చేర్పులు, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శనివారం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్ వీడియోకాన్ కాన్ఫరెన్స్ హాలులో తొలి జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2023 నుండి ఆధార్ కార్డు సేవలలో మాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ కై రుసుము వసూలు చేయబడుతుందని ఐదు నుండి ఏడు సంవత్సరముల లోపల మార్పులు ఒకసారి ఉచితంగా చేయడం జరుగుతుందని తదుపరి నిబంధనల మేరకు చార్జీలు వసూలు చేయబడతాయి అన్నారు. అదేవిధంగా 15 నుండి 17 సంవత్సరముల వరకు ఉచితంగా 17 సంవత్సరములు తర్వాత చార్జీలు వసూలు చేయబడతాయి అన్నారు. ఆధార్ సేవలు మరియు ధరలు పట్టికలను ఆయా ఆధార్ కేంద్రాలలో గ్రామ వార్డు సచివాలయాలలో విధిగా ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని 61 ఆధార్ కేంద్రాలలో రోజువారి ఎంతమంది సేవలు వినియోగించుకుంటున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదర్ సంబంధిత సేవలు కు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆధార్ సంబంధిత సేవలు పై సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని యూనిట్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీ భాస్కర్ ని ఆయన కోరారు. పల్నాడు జిల్లాకు సంబంధించి ఆధార్ అప్డేషన్ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 2015 సంవత్సరానికి ముందు ఆధార్ కార్డు పొందిన వారు వారి వారి వివరాలను పేరు, చిరునామా తదితరములు ఆధారాలతో ఆధార్ కార్డులో మరోసారి అప్డేట్ చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఆధార్ కార్డ్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి అనువైన 1000 చదరపు గజాల స్థలాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ గుర్తించి ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వినాయకం కు సూచించారు. ఆధార్ కార్డుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబరు 1947 కు కాల్ చేయవచ్చని ఆయన సూచించారు. అనంతరం ఆధార్ లింక్డ్ బర్త్ రిజిస్ట్రేషన్ పై సమీక్షించారు. ఆధార్ కార్డులలో సందర్భంగా సిబ్బంది అవకతవకలకు పాల్పడకుండా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శోభారాణి, పిడి డిఆర్డిఏ బాలు నాయక్, ఎల్ డి ఎం వెంకటేశ్వర్లు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆదార్ సేవలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 18 ప్రజా పలన ప్రతినిధి పట్ట ణంలోని కమ్మ కళ్యాణ మండపంలో కమ్మ సంఘం ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుఆ దివారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉచిత ఆధునాతన కంటి చూపు పరీక్షలు, వైద్య సేవలు అందుబాటులోకి రావడం మంచి పరిణామమని ,ప్రజలు వైద్య శిబిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు , నం దిగామ కమ్మ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్ర మాలు చేయడం అభినందనీయమని చెప్పారు ,కమ్మ సంఘం కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించా రుఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు దొంతి రెడ్డి దేవేందర్ రెడ్డి , కే డి సి సి డైరెక్టర్ కొమ్మినేని రవి శంకర్ , పీపీ రంగా, వాసుదేవరావు , కామసాని సత్య వతి , సత్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నా రు

## వైసీపీ దుర్మార్గపు, అరాచక, రౌడీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. మాచర్ల పట్టణంలో మెయిన్ బజార్లో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి "కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులపై వైసీపీ గుండాల దాడులను తీవ్రంగా ఖండించిన జ్యోతుల నెహ్రూ.. మాచర్ల పట్టణం మెయిన్ బజార్లో, మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో" ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తుంటే వైసీపీ రౌడీ మూటలు గుండాలు 100 మంది పైగా కర్రలతో రెండు చోట్ల దుమ్ముగూడారని పోలీసులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడం దారుణం.. ఏపీ లో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం కొనసాగుతుందని మాచర్లలో జరిగిన ఘటన నిదర్శనం టిడిపి కార్యాలయం టిడిపి కార్యకర్తల ఇళ్లను, కార్లను, బైక్ లను ధ్వంసంచేసి వైసీపీ గుండాలు తగలబెడుతుంటే పోలీసులు చోద్యం చూశారు.. టిడిపికి చెందిన బీసీ, ఎస్సీ ఎస్టీ నాయకుల ఇళ్ళే లక్ష్యంగా వైసిపి గుండాలు దాడులకు తెగబడ్డారు. టిడిపి ఇన్చార్జ్ బ్రహ్మారెడ్డిని మాచర్ల నుంచి వేరే ప్రాంతానికి తరలించి టిడిపి కార్యకర్తలని పోలీసులు చెల్లా చెదురు చేసిన తర్వాత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రౌడీ మూకలు గంటల తరబడి దహనాలు, విధ్వంసాలు, లూటీలు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? ఇది పోలీసులు, వైకాపా కలిసి చేసిన కుట్ర కాదా? గతంలో టిడిపి చలో ఆత్మకూర్ 100 దళిత కుటుంబాలను గ్రామ పరిష్కరణ చేసిన నేపథ్యంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమా, ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న హైకోర్టు అడ్వకేట్ పారా కిషోర్లపై తురక కిషోర్ హత్యా ప్రయత్నం చేశాడు, ఇంతవరకు పోలీసులు చర్యలు తీసుకోకపోగా తురకా కిషోర్ కు మున్సిపల్ చైర్మన్ ఇచ్చి రౌడీయిజానికి,హత్యా రాజకీయాలకు వైసిపి పట్టం కట్టింది. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లో ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, ఎస్పీ రవిశంకర్ రెడ్డి పర్యవేక్షణలోనే మాచర్ల విధ్వంసకాండ జరిగింది. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై వైసీపీ మూకల మారణకాండ కొనసాగుతుంది, ప్రజల ఆస్తులతో పాటు మానప్రాణాలకు వైసీపీ ప్రభుత్వం లో రక్షణ లేకుండా పోయింది అనడానికి మాచర్ల లో ఘటన తాజా నిదర్శనం...

## ఒక్కొక్కరైతుకు లక్ష రూపాయలు చొప్పున ముగ్గురు రైతులకు మూడు లక్షలు ఇచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 18.:ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ , తుఫాన్ వల్ల భారీగా నష్టపోయిన మూడు కుటుంబాల రైతుకు లక్ష రూపాయలు చొప్పున ఇస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క రైతుకు నష్టపరిహారం చెల్లించలేదని వారి దగ్గర ఉన్న దాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రజలందరూ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ఈరోజు జరిగిన జనసేన కౌలు రైతు భరోసా యాత్రలోబాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ వారి ఆధ్వర్యంలో.చింతల లక్ష్మి భర్త మస్తాన్ రావు శృంగారపురం, కోట శిరీష భర్త కోట తిరుపతిరెడ్డి పాండురంగాపురం, సురగాని శైలజ భర్త సురగాని శ్రీనివాసరావు నల్లమోతు వారి పాలెం వారికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ముగ్గరికి నియోజకవర్గము నుండి జనసేన కౌలు రైతు భరోసా చెక్కులు అందుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## నిజాయతీ... మానవత్వం లేని ప్రభుత్వం ఇదీ









సత్తెనపల్లి ప్రజా పాలన:పది రోజులైనా మాండౌస్ తుపాను బాధిత రైతుల వంక కన్నెత్తి చూడలేదు సత్తెనపల్లి కౌలు రైతు భరోసా యాత్ర సభలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారుఅన్నం పెట్టే అన్నదాతకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. ఈ మూడున్నరేళ్లలో దాదాపు 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. బలవన్మరణాలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాల దీనస్థితిని చూసైనా ప్రభుత్వ పెద్దల మనసు కరగడం లేదని, వారిలో మానవత్వం లేదని అన్నారు. ఆదివారం ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం దూళిపాళ్ల గ్రామంలో జరిగిన కౌలు రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న 210 కౌలు రైతు కుటుంబాలకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి చేతులు మీద రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఉమ్మడి అనంతపురం, పశ్చిమ గోదావరి, కర్నూలు, ప్రకాశం, తూర్పుగోదావరి, కడప జిల్లాలో కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతంగా నిర్వహించాం. ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాలకు భరోసా నింపాం. కౌలు రైతుల ఆత్మహత్యల గురించి తెలిసిన వెంటనే సమాజంలో బాధ్యత గల వ్యక్తిగా స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు... తన సొంత నిధులు రూ.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క గుంటూరు జిల్లాలోనే 280 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ కాదు కదా... స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవరూ బాధిత కుటుంబాలను పరామర్శించిన దాఖలాలు లేవు. ప్రభుత్వం ఇస్తామన్న నష్టపరిహారం రూ. 7 లక్షల కూడా వైసీపీ సానుభూతిపరులకే ఇచ్చారు తప్ప మిగిలిన రైతు కుటుంబాలను గాలికొదిలేశారు. ఫోటోలు కోసం కాదు ... భరోసా నింపడానికే వచ్చాం సజ్జల గారూ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి గారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ గారు ఫొటోల కోసమే కౌలు రైతు భరోసా యాత్ర చేస్తున్నారు అని మాట్లాడుతున్నారు. అయ్యా సజ్జల గారు... పవన్ కళ్యాణ్ గారు ఫొటోలే దిగాలనుకుంటే చాలా మంది క్యూలో ఉంటారు. జనసేన పార్టీ ఆర్థిక సాయం చేస్తున్న చాలా మంది అసలు కౌలు రౌతులే కాదని కొంతమంది వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. వాళ్లందరికీ ఛాలెంజ్ చేస్తున్నాం. మీకు దమ్ముంటే ఇక్కడికి వచ్చి చెక్ చేసుకోవచ్చు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 281 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు మా దృష్టికి వచ్చింది. వాళ్లందరికీ పార్టీ తరపున సాయం చేయాలని నిర్ణయించుకున్నాం. అయితే జనసేన సభకు రాకుండా కొంతమంది వైసీపీ నాయకులు వాళ్లను బెదిరించారు. సభకు వెళ్తే ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం నిలిపివేస్తామని భయపెట్టారు. అయినా వాళ్ల బెదిరింపులకు భయపడకుండా దాదాపు 210 కుటుంబాలు ఈ సభకు వచ్చారు. ఇక్కడి వచ్చిన చాలా మంది బాధితులు స్థానిక నాయకులు, తహసీల్దార్, కలెక్టర్ చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన వాళ్లే. నిజాయతీగా పాలించడం, రైతులకు అండగా నిలబడటం ఈ ప్రభుత్వానికి చేతకాదు. మాండౌస్ తుపాను వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయి ఉంటే, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. పదిరోజులైనా ఇప్పటి వరకు రైతులకు తక్షణ సాయం అందించలేదు" అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ బొలిశెట్టి సత్య, శ్రీ పెదపూడి విజయ్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదె వెంకటేశ్వర రావు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ నాయకులు శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ పోతిన మహేష్, శ్రీ సయ్యద్ జిలానీ, శ్రీ నయుబ్ కమాల్, శ్రీ బేతపూడి విజయ్ శేఖర్, శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ నేరెళ్ళ సురేష్, శ్రీ బండారు రవికాంత్, శ్రీమతి బోని పార్వతి నాయుడు, శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, శ్రీ మనుక్రాంత్ రెడ్డి, డా. గౌతమ్, శ్రీ వీరవల్లి వంశీ సిరిగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.లి పార్టీలో చేరిన శ్రీ బొర్రా అప్పారావుసత్తెనపల్లికి చెందిన నాయకుడు శ్రీ బొర్రా వెంకట అప్పారావు రాజుపాలెం మండలం తోట నరసయ్య ముప్పాల మండలం సిరిగిరి పవన్ సత్తనపల్లి రోలర్ నాదెండ్ల నాగేశ్వరరావు నగరకల్లు మండలం తాడుపాయి లక్ష్మి శ్రీనివాస్



# అన్నా.. మోసపోయాం న్యాయం చేయవా?!



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: పాపం అని సానుభూతితో మానవత్వంతో ఆదుకున్నందుకు మమ్మల్ని నిలువునా ముంచేసి, ఇల్లే ఖాళీచేసి వెళ్లిపోయిందని, తమకు న్యాయం చేయాలని పలువురు బాధిత మహిళలు ఎంపీ మార్గాని భరత్ రామ్ ను ప్రాధేయపడ్డారు. ఇందుకు సంబంధించి బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..రాజమండ్రి నగరంలోని లలితానగర్ కు చెందిన పలువురు మహిళలు చిట్టీలు కట్టి డబ్బు పొదుపు చేసుకుంటున్నారు. అయితే అదే ప్రాంతంలో ఉండున్న రమణమ్మ అనే మహిళ తన కుమార్తె కడుపుతో ఉందని, ఆర్థిక సహకారం అందజేస్తే తీర్చేస్తానని నమ్మబలికింది. ఇదే తరహాలో ఒకరికి తెలియకుండా ఒకర్ని అడిగింది. ఎవరికి వారు లక్ష, అంతకంటే ఎక్కువ కూడా సదరు మహిళకు ఇచ్చారు. చిట్టీలు పాడి మరీ ఇచ్చారట. తీరా చూస్తే గత మూడు నాలుగు నెలలుగా ఆ మహిళ జాడ కానరావడం లేదు. మొత్తంపై రూ.పది పన్నెండు లక్షలకు పైగానే సొమ్ములతో ఉడాయించిందని బాధిత మహిళలు ఎంపీ భరత్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో ఎంపీ భరత్ ను కలిసి న్యాయం చేయమని వేడుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఆమె ఎవరో తెలియకుండా అంత డబ్బెలా ఇచ్చారని ఎంపీ ప్రశ్నించారు. గతంలో అవసరమంటే ఇచ్చామని, తీర్చేసిందని, ఆ నమ్మకంతో ఇచ్చామని, సంపరలో తనకున్న ప్రాపర్టీ అమ్మేసి అప్పులు తీరుస్తామంటే..పాపం కష్టంలో ఉందని సహాయం చేసినందుకు నిలువునా ముంచేసిందని వాపోయారు. ఆమె అల్లుడి ఫోన్ పనిచేస్తోందని, అయినా తీయడం లేదని చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేయమని ఎంపీ సూచించారు. అసలు తమ గోడు పోలీసులు పట్టించుకోవడం లేదని, మీరే ఎలాగైనా న్యాయం చేయాలని ఆ బాధిత మహిళలు ఎంపీ భరత్ ను కన్నీరు కారుస్తూ ప్రాధేయపడ్డారు. దీంతో చలించిపోయిన ఎంపీ భరత్ వెంటనే త్రీ టౌన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. బాధితులకు తగు న్యాయం చేయమని సూచించారు.

**డ్వాక్రా డబ్బులతో ఉడాయించాడు..**

తన కొడుకు డ్వాక్రా సొమ్ము లక్ష రూపాయలతో ఉడాయించాడని స్వయంగా తల్లే ఎంపీ భరత్ వద్ద ఫిర్యాదు చేసింది. కోడలు డ్వాక్రా సంఘానికి సెక్రటరీ అని, అయితే ఇంట్లో జాగ్రత్త చేసిన మొత్తం సొమ్ము పట్టుకుని ఎక్కడికో వెళ్ళిపోయాడని ఆ ప్రబుద్ధుడి తల్లి, భార్య ఎంపీ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వీరిది నగరంలోని వై జంక్షన్ వద్ద సుబ్బారావు పేట. గతంలో కూడా ఇలానే చేశాడని అత్తా కోడలు ఎంపీ భరత్ కు ఫిర్యాదు చేశారు. వీరి ఆవేదనను అర్థం చేసుకున్న ఎంపీ భరత్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి సత్వరమే న్యాయం చేయమన్నారు.

**ఆకతాయిలు తాగి న్యూసెన్స్ చేస్తున్నారు..**

నగరంలోని ఇన్నీసుపేట వరలక్ష్మీ దేవి గుడి వద్ద కొంతమంది ఆకతాయిలు తాగి న్యూసెన్స్ చేస్తున్నారని, దీనివల్ల ప్రజలు ఆందోళనకు గురి కావలసి వస్తోందని ఇన్నీసుపేట ప్రాంత ప్రజలు ఎంపీ భరత్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, ఇన్నీసు పేట వరలక్ష్మి దేవి గుడి వద్ద మద్యం తాగి గొడవలు సృష్టించే వారిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇమ్మని ఆదేశించారు. నగరంలో రౌడీయిజం లేకుండా చూడాలని ఎంపీ భరత్ పోలీసు అధికారులకు సూచించారు.

అలాగే వివిధ సమస్యలపై ప్రజలు ఎంపీ భరత్ ను కలిసి అర్జీలు సమర్పించారు. వీటిలో చాలా వరకూ అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైసీపీ నాయకురాలు పోలు విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## నేడు నవీన్ పాదయాత్రకు భారీగా తరలిరండి

**తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చినమండల కన్వీనర్ మంగరాతి**





వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల.నవీన్ కుమార్ పాదయాత్ర చేపట్టడం జరిగిందని, ఈ పాదయాత్రకు గోకవరం మండలంలోని తెదేపా శ్రేణులంతా భారీగా తరలిరావాలని మండల కన్వీనర్ మంగరాతి. రాము పిలుపునిచ్చారు. డిసెంబర్ 19 సోమవారం నాడు జగ్గంపేట మండలంలో ఇర్రిపాక గ్రామంలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ స్వగృహం నుండి ఉదయం తొమ్మిది గంటలకు పాదయాత్ర ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలా టిడిపి ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, నియోజవర్గాల టిడిపి ఇన్చార్జిలు,మాజీ ఎంపీలు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లు అనేక మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరవుతున్నారని తెలిపారు. కిర్లంపూడి, గండేపల్లి, గోకవరం మండలాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి వివరిస్తూ నవీన్ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగిందని అదేవిధంగా జగ్గంపేట మండలంలో పాదయాత్ర పూర్తి చేసుకోవాలని, ఇందుకుగా ను గోకవరం మండలంలోని తెదేపా శ్రేణులంతా పాదయాత్రలో పాల్గొనవలసిందిగా మంగరాతి. రాము పిలుపునిచ్చారు.

## గోదావరి కాలుష్యంపై పేపర్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం

## సరికాదు అడ్డతీగల పవన్ గిరి స్వామి వెంకట రామయ్య



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:నగర ప్రజలకు అనారోగ్యం పాలు చేసే గోదావరి కాలుష్యంపై పేపర్ మిల్లు యాజమాన్యం సంవత్సరాలు పాటు నిర్లక్ష్యం వహించడం సరికాదని అల్లూరి సీతారామరాజు జిల్లా మండలం పవనగిరి స్వామి జీ తణుకు వెంకటరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అడ్డతీగల నుంచి సుమారు 13 మంది స్వామీలు నెలరోజులు పైబడి గోదావరి కాలుష్యానికి వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేస్తున్న టీ కే విశ్వేశ్వర రెడ్డి దీక్ష శిబిరాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ టీ కే దీక్ష చేయడం అభినందనీయమని ఆయన దీక్షకు ప్రభుత్వం, ప్రజలు, పేపర్ మిల్లు యాజమాన్యం స్పందించాలని నగర ప్రజలకు కలుషితం కానీ మంచినీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ తాను చేస్తున్న దీక్షకు ప్రజలు, ప్రజాసంఘాలు మద్దతు ఇస్తున్నాయని అయితే పేపర్ యాజమాన్యం మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాపట్ల జిల్లా వై యస్ ఆర్ పార్టీ కార్యాలయ శంకుస్థాపన ఆహ్వానం



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.18.బాపట్ల మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు తెలియపరచడమైనది రేపు ఉదయం 11 గంటలకు కర్లపాలెం బాపట్ల రహదారిలోని టీచర్స్ కాలనీ మొదటి లైన్ వద్ద బాపట్ల జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో, మన ప్రియతమ నాయకులు మాజీ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ ఇన్చార్జులు,హాజరవుతున్నారుకనుక మన బాపట్ల మండలం నుంచి జడ్పిటిసి,సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము కోరుచున్నాం.కోకి రాఘవ రెడ్డి బాపట్ల మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

## సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో కౌలు రైతు భరోసా యాత్రలో జనసేనాని పవన్ కల్యాణ్



సత్తెనపల్లి పజాపాలన: అన్నం పెట్టే రైతు కన్నీరు పెడితే మంచిది కాదు.సుభిక్షంగా ఉండదు.తుఫాన్ వస్తే.. ప్రభుత్వం నుంచి పలకరింపు లేదు.ఇంతమంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వానికి కనికరం లేదు.నా వంతు నేను కష్టపడి సంపాదించిన సొమ్ము పంచుతున్నా.దానికి కూడా అడ్డంకులు సృష్టింస్తున్నారు.ప్రచారం కోసం రెడీ చేస్తున్న వాహనానికివారాహి అమ్మవారి పేరు పెట్టాను.వాహనం రంగు,హైట్ దాని టైర్లు గురించి విమర్శలు చేస్తున్నారు.వైసిపి నాయకులు చేసే దోపిడీ ఎంత.? అని అడుగుతున్నా.నేను పుట్టిన కులం నాయకులతో విమర్శలు.బూతులు చేపిస్తున్నారు. వైసిపి గాడిదలకు చెప్తున్నా మీ గాండ్రిపులకి నేను భయపడను.గుర్రం జాషువా స్ఫూర్తిగా తీసుకున్నా..అన్ని కులాలను గౌరవిస్తా.అంబెడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తా.2019 ఎన్నికల్లో గాజు గ్లాసు కాదు,నా గుండెల్లో గునపం అన్న అంబటి రాంబాబు..నాపై విమర్శలు మాని, ముందు పోలవరం ఫినిష్ చేయండి.పెన్షన్లు, ఇన్సురెన్స్ ల పై కమిషన్లు తీసుకోవటం,శవాల మీద పేలాలు ఎరుకునే నీచ సంస్కృతి నాకు లేదు.అది అంబటికే ఉంది.అంబటి కాపుల గుండెల కుంపటి.వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం రాదు.రానివ్వం.వైసిపి చిల్లర వేషాలు..తప్పు పాలనపై దృష్టి లేదు,పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, వంటి వాటిపై కాకుండా పనికిరాని విషయాలపై వైసిపి ఫోకస్ చేస్తుంది.144 సెక్షన్ ఉంది కాబట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయను.నాకు ఎలాగైతే ఆంక్షలు,నిబంధనలు ఉన్నాయో,వైసిపి నేతలకు కూడ కూడా అలాగే వర్తింప జేయండి.అణగారిన వర్గాలు,అధికారం చూడని వారు అధికారంలోకి రావాలంటే . మీమెంతో మాకంత అనే విధంగా దామాషా పద్ధతి పాటించాలి.అణగారిన వర్గాలకు సాధికారత ఉండాలి.అధికారం చూడని వారికి అధికారం వచ్చేలా చేయాలి. అదే జనసేన లక్ష్యం.వైసిపి బిసి సభలో రొయ్యల వేపుడు, చికెన్ ఫ్రై, బిసి లకు బిర్యానీలు పెట్టాం అని ప్రచారం చేశారు.బిసిలంటే బిర్యానీ కోసం ఎగబడే వారు కాదు. కొద్ది మందికి పదవులు ఇస్తే బిసి సాధికారత రాదు.పిచ్చి ఆలోచనలు తప్పు..బిసి విద్యార్థులకు పోషక ఆహారం ఇస్తున్నారా..?స్కాలర్ షిప్ లు, సమయానికి ఇస్తున్నారా? ఎంతమంది ఉద్యోగాలు ఇచ్చారు.?వైసిపి వ్యతిరేక ఓటు చీలనవ్వను. అదే మాటతో ఉన్నా.ప్రభుత్వ వ్యతిరేక శక్తులను కలుపుతా.వైసిపి ప్రభుత్వాన్ని పడగొడతా.కొత్త ప్రభుత్వం రాకపోతే భవిష్యత్ నాశనం అవుతుంది.ఎవరూ అపుతారో చూస్తా.కొత్త యువ నాయకత్వం రావాలి.నేనువచ్చే రెండు తరాల కోసం ఆలోచిస్తున్నా.మీరు బలంగా కోరుకుంటే సీఎం అవుతా.అవినీతి రహిత పాలన ఇస్తా.ప్రభుత్వం ఏర్పడితే అన్నింటిపై శ్వేతపత్రం రిలీజ్ చేస్తా.ప్రజలకు తప్ప ఎవరికి కొమ్ము కాయను.రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చేస్తా, రైతు పక్షాన నిలుస్తా.నూతన పాలసీలు తీసుకొస్తా.భవిష్యత్తు ఎన్నికల్లో వైసిపి హింసా మార్గం అనుసరిస్తుంది..గొడవలు,దాడులు ఉంటాయి.జనసేన వీర మహిళలు, నాయకులుఅన్నింటికీ సంసిద్ధం కండి. మార్పు రావాలంటే పోరాటం తప్పదు.బాధ్యతగా ఉండండి.నేను అండగా ఉంటాను.ఎన్నికల వ్యూహం నాకొదిలేయండి.అధికారం దిశగా ఎలా అడుగులు వేయాలో చూస్తా.వైసిపి గాడిదలు ఎం కూసినా ఓడి పోవటం ఖాయం.వారాహితో రోడ్ల మీద తిరుగుతా.ముఖ్యమంత్రితో సహా ఎవరైనావారహిని ఆపండి. నేనేంటో చూపిస్తా.బెదిరించే నాయకులు ఉంటే ఎదురించే యువత ఉండాలి.నన్ను ఆపాలని చుస్తే లేస్తా.బలమైన సమాధానం ఇస్తా. అలుపెరుగని యుద్ధం ఇస్తా.

## రెచ్చగొట్టి రాజకీయాలు చేయటం ప్రతిపక్ష పార్టీలకి మంచి పద్ధతి కాదు: నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి ):రెచ్చగొట్టి రాజకీయాలు చేయటం ప్రతిపక్ష పార్టీలకి మంచి పద్ధతి కాదు అని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం మాచర్ల ఘటనలో గాయపడిన బాధితులను.. నరసరావుపేట పట్టణంలోని.. జీబీఆర్ ఆస్పత్రి నందు పరామర్శించిన అనంతరం మీడియాతో.. మాట్లాడిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు.రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పరిపాలన జరుగుతుందని , ఏ పార్టీ వారు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నా.. ప్రభుత్వం సహకరిస్తోందని అన్నారు.ఎక్కడ గొడవలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండేలా పాలన జరుగుతుంది.ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా ప్రవర్తన ప్రజల శాంతి బాధ్రతలు దృష్టిలో ఉంచుకుని నడుచుకోవాలి.పల్నాడు ప్రాంతం, మాచర్లలో గత 15 ఏళ్లుగా గొడవలు లేవు... ప్రస్తుతం ప్రతిపక్షాల వల్ల గొడవలు చెలరేగుతున్నాయని అన్నారు.లా అండ్ ఆర్డర్ సక్రమంగా జరిగేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటునే ఉన్నారు.రెచ్చగొట్టే రాజకీయాలు వల్ల.. కార్యకర్తలు, వారి కుటుంబాలు సామాన్య ప్రజానీకం ఇబ్బంది పడాల్సి వస్తోంది..ఈ విషయాల్ని గుర్తెరిగి ప్రతిపక్షాల వారు నడుచుకోవాలి.. వైఎస్ఆర్సీపీ ప్రతిపక్షంలో ఉన్నపుడు ఎక్కడ, ఎప్పుడూ రెచ్చగొట్టే రాజకీయాలు చేయలేదు.మాచర్ల ఘటనలో రెచ్చగొట్టే రాజకీయాలు చేసేలా ప్రవర్తించిన ప్రతిపక్షాల తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.మాచర్ల లో ప్రస్తుతం పరిస్థితులు అన్ని సర్దుమనిగాయని , ఇలాంటి ఘటనలను ఉపేక్షించ వద్దని అధికారులకు సూచించాం అని అన్నారు. మీడియా వారు రెచ్చగొట్టే ప్రచార వార్తలు ప్రచారం చేయవద్దు అని అన్నారు.

## రంపయర్రం పాలెంలో కామేష్ మెమోరియల్ గ్రంధాలయం ప్రారంభం



తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామం లో స్కూల్ మేట్స్ ట్రస్ట్ సభ్యులు, స్నేహితులు మరియు గ్రామప్రజల సహకారం తో కామేష్ మెమోరియల్ గ్రంధాలయం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిధి గా చైర్మన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ శ్రీమతి శ్రీ దూలం పద్మ వెంకన్నబాబు ప్రారంభం చేసినారు. ఈ కార్యక్రమం కి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వి ఎల్ ఎన్ యస్ వి ప్రసాద్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,గ్రామ సర్పంచ్ బాధంపూడి హర్షిత ప్రకాష్ వైస్సార్ పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, తంటికొండ దేవస్థానం డైరెక్టర్ పాటి చిన్నబ్బాయి, రిటైర్డ్ జిల్లా గ్రంధాలయ ఆధికారి మారిశెట్టి సత్యనారాయణ,టీడీపీ గ్రామ అధ్యక్షులు సత్యం పెద్దబ్బులు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయలు వెంకటేశ్వరరావు మాస్టర్, టీ ర్ ఈ ఏ అధ్యక్షులు చిక్కం దొరబాబు, జాజుల వెంకట్రావు, నరుకుల నానీబాబు, పప్పు రాఘవులు, హైస్కూల్ శ్రీను మాస్టర్ , గోకవరం గ్రంధాలయ ఆధికారి ప్రియదర్శిని, కామేష్ తండ్రి పాటి భద్రం, అన్నయ్య పాటి రాములు, పాటి సత్తిబాబు, ఉంగరాల ఆదివిష్ణు, తోట్టా వీరపండు, జాజుల అవతారం, సత్యవరుపు సత్యనారాయణ, గంట చిలకయ్య,పంచాయతీ బాబురావు. స్కూల్ మేట్స్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు పాటి రాజా గౌరవ సలహాదారులు కాకర విష్ణు, ప్రధాన కార్యదర్శి తిరుపతి బాబీ ట్రస్ట్ సభ్యులు చిక్కం సతీష్,పంతం త్రిమూర్తులు, నవనసి చలపతి కురువేళ్ల పాండు, ఉంగరాల సుబ్బు, రాంబాబు చెర్ల మణికంఠ పాటి వెంకటరమణ, సాయిరాం, ఉంగరాల బుజ్జి, కాకర దుర్గరావు, కాళ్ళ దుర్గాప్రసాద్, దేవాలంక శేఖర్, గంట గోపి, పెరవలి సూరిబాబు ఈ గ్రంధాలయానికి స్థలం విరాళంగా ఇచ్చినవారు దేవాలంక నారాయణ మూర్తి వారి కుటుంబసభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అవగాహన చైతన్య సదస్సు




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక పుష్కర ఘాట్ నందు గల ఏపి. ఎన్.జి.ఓ భవన్, జరిగిన ఈ సదస్సుకు ఫెడరేషన్ అధ్యక్షులు తోరం రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సీనియర్ నటుడు,గాయకులు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర పాల్గొన్నారు.. రాజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ స్థిరపడి, అభివృద్ధి చెందాలని, స్థానిక నటీనటులు,సాంకేతిక నిపుణులు మరియు ఔత్సహికులు అందరికీ జీవనోపాధి కలగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు 24 క్రాఫ్ట్స్ సభ్యులు అందరూ నేరుగా అందుకోవాలని ... "ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్... %ఖీ%-228" కృషి చేయడమే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు.జిత్ మోహన్ మిత్ర మాట్లాడుతూ ఎంతో మంది కళాకారులకు,షూటింగ్ లకు నిలయమైన, కళల కాణాచి రాజమహేంద్రవరం లో ఈ అవగాహన సదస్సు జరగడం గర్వ కారణం అన్నారు.. అలాగే స్థానిక కళాకారులకు తగిన ప్రాధాన్యత అందివ్వాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సీపీ. నగర అధ్యక్షులు అడపా వెంకటరమణ, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు మేడా శ్రీనివాస్,ప్రభుత్వ కార్మిక శాఖ అధికారి కార్తీక్ , నటీనటుల సంఘం అధ్యక్షులు రాపా ధనుంజయ్,ముత్తుకూరు నర్సింహులు,కార్యదర్శి శశీ దేవి, కోనసీమ జిల్లా అధ్యక్షులు మోకా సుబ్బారావు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాధ రెడ్డి,బాలు,మానస,నాదెళ్ళ శాంత కుమారి,పులప రామకృష్ణ, ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు డి.శ్రీనివాస్,పిచ్చుక మహేష్,డా.గిరజాల సోమరాజు నాయుడు, బి.వెంకట రాజు , మరియు వివిధ శాఖల సినిమా రంగ కళాకారులు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేశారు.

## విశ్వేశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

**టీకే విశ్వేశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం**

రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:పేపర్ మిల్లు జల కాలుష్యాన్ని



అరికట్టాలని డిమాండ్ చేస్తూ గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి గత 33 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలు ఆది వారం 34 వ రోజుకు చేరుకున్నాయి.అయితే ఈ రోజు సాయంత్రం 4.30 కి ఆయన్ను డాక్టర్ పరీక్షించారు.బీపీ, షుగర్ డౌన్ అయినట్లు డాక్టర్ తెలిపారు. ఈ పరిస్థితి చేయి దాటి పోకుండా పేపర్ మిల్లు యాజమాన్యం జల కాలుష్య సమస్య వెంటనే చర్చలకు పిలవాలని దీక్షా శిబిరం వద్ద పలువురు కోరారు.64 సంవత్సరాల వయసు లో కూడా ఖచ్చితంగా ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు దీక్షకు కూర్చోడం, సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత దీక్ష విరమణ చేయడం ఈ కాలంలో అనితర సాధ్యమైన విషయం . ఇంత పారదర్శకంగా ప్రజలందరి తరపున స్వచ్ఛమైన కాలుష్యం లేని గోదావరి నీటి కోసం చేస్తున్న యజ్ఞం లాంటి ఈ ఉద్యమాన్ని పేపర్ మిల్లు యాజమాన్యం ఇప్పటికీ తేలికగా తీసుకుంటే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని పలువురు తమ,అభిప్రాయం వ్యక్తం చేశారు.




**కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం లింగారెడ్డి పాలెం నుంచి స్వాములు అందరూ కలిసి కాలినడకతో మోపిదేవి గుడికి పాల కావిడతో బయలుదేరగా గ్రామంలోని భక్తులందరూ స్వాములను దర్శించుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు**

## మాచర్లలో టిడిపి కార్యకర్తలపై జరిగిన దాడులను ఖండిస్తున్న బాపట్ల ఇంచార్జ్ వేగేసేన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 18.మాచర్లలో తెలుగుదేశం నాయకులు, కార్యాలయం మీద జరిగిన విద్వంసకాండ ను తీవ్రంగా ఖండిస్తూ జరిగిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేసిన నరేంద్ర వర్మ,కామెంట్స్.మాచర్ల విద్వంసకాండ కు పోలీసులదే బాధ్యత:నరేంద్ర వర్మ,మాచర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న నియోజకవర్గ ఇన్ ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి మీద వైసీపీ రౌడీముకలు దాడి చేస్తే అధికారానికి తలొగ్గి పోలీసులు తిరిగి ఆయన మీదే కేస్ పెట్టడం విడ్డురం.బ్రహ్మారెడ్డి ఇంటి మీద, టీడీపీ కార్యాలయం మీద బహిరంగంగా రాడ్డులు, మరణయుదలతో వైసీపీ రౌడీలు తెగబడి దాడి చేస్తే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు.ఒక్క మాచర్ల నియోజకవర్గంలో నే దాదాపు 16మంది టీడీపీ బీసీ నాయకులను హతమార్చారు. కానీ ఇంతవరకు ఎవరి మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అధికారం శాశ్వతం కాదు వ్యవస్థ లే శాశ్వతం అనే విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించి రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులదే. ప్రజలలో వైసీపీ పార్టీకి ఆదరణ తగ్గిపోయింది. అందుకే దాడులు, రౌడీయిజం తో ప్రతిపక్ష పార్టీలను భయపెట్టాలని చూస్తున్నారు.ఇలాంటి బెదిరింపులకు, దాడులకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భయపడరు,ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీ నే అని నరేంద్ర వర్మ ధీమా వ్యక్తంచేశారు.

## నేడు ఎమ్మెల్యే రక్షణనిధి ప్రారంభించనున్న చేయూత మహిళా మార్ట్




ప్రజాపాలన, విస్సన్నపేట ప్రతినిధివిస్సన్నపేటలో వెలుగు గ్రూపు మహిళలచే ఏర్పాటు చేయబడిన చేయూత మహిళా మార్ట్ ఈ నెల 19వ తేదీన తిరువూరు ఎమ్మెల్యే క.రక్షణనిధి ప్రారంభించనున్నట్లు క్రాంతి పథకం ఏరియా కో-ఆర్డినేటర్ రాజశ్రీ ఆదివారం తెలిపారు. మహిళాలు ఆర్థికంగా ఎదగాలనే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహంతో ఈ మార్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మార్ట్‌లో అతి తక్కువ ధరలకే సరుకులు లభిస్తాయని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో కానరాని పరిశుభ్రత

ప్రజాపాలన, విస్సన్నపేట ప్రతినిధి: విద్యాలవాడగా అభివృద్ధి చెందుతున్న విస్సన్నపేటలో ఎమ్మార్వో, ఎమ్డీవో, ఎం.ఇ.వో, గృహనిర్మాణ శాఖ, వెలుగు తదితర ప్రభుత్వ కార్యాలయాల ఒకే చోట ఉన్నప్పటికీ ఆవరణలో పరిశుభ్రత కానరావటంలేదు. మండల పరిధిలో వివిధ గ్రామాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారికి అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తుంది. ఇన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదని పలువురు వాపోతున్నారు. పాడైపోయిన ఆటో ఒక మూలన పడి ఉంది, అది పాములకు నిలయంగా మారింది. కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేసినప్పటికీ పాముల భయంతో పాటు దుర్వాసన రావటంతో దట్టంగా పెరిగిన పిచ్చిన చెట్లతో ఆ ప్రాంతంలో వేచి ఉండటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# పోలీసుల కనుసన్నల్లోనే విధ్వంసకాండ

## తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

### రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మారుస్తున్నారు
### వైసీపీ తగిన మూల్యంచెల్లించక తప్పదు
### రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి లేదు



పర్చూరు, డిసెంబర్ 18, ప్రజాపాలన : పోలీసుల కనుసన్నల్లోనే, మాచర్లలో వైకాపా నాయకుల విధ్వంసకాండ సాగిందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. వైసిపి పాలకులు రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మారుస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో అరాచకాలు,విద్వేశాలు, విధ్వంసాలు కూల్చివేతలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మాచర్లలో బ్రహ్మారెడ్డికి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నేతలు ఓర్చుకోలేక పోతున్నారని అన్నారు.భవిష్యత్తులో వైసిపి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఏపీలో స్టేట్స్ స్పాన్సర్డ్ టెర్రరిజం కొనసాగుతుందనడానికి మాచర్లలో జరిగిన ఘటన నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాగిస్తున్న దమనకాండకు తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. ఆయన మాటల్లో ఇలా....తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, ముందుగా నిర్ణయించిన ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని, ఇన్ ఛార్జి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో, సాయంత్రం 5గంటల నుంచి కరపత్రా లు పంచుకుంటూ ప్రశాంతంగా 6గంటల ప్రాంతంలో మున్సిపల్ ఆఫీసు ప్రాంతానికి చేరుకోవడం జరిగింది. ఆ సమయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కిషోర్ ఆధ్వర్యంలో వందలాది మంది పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రౌడీమూక టిడిపి నేత బ్రహ్మారెడ్డి టిడిపి కార్యకర్తలపై దాడి చేశారు. దాడికి గురైన బ్రహ్మారెడ్డిని అరెస్టు చేశారు, కాని తురకాకిశోర్ ను అరెస్టు చేయలేదన్నారు. కార్డన్ సెర్చి చేసి టిడిపి వారివద్ద ఆయుధాలు లేవని తెలుసుకున్న తరువాతే దాడిచేసి హత్యాప్రయత్నం చేశారు.బ్రహ్మారెడ్డిని మాచర్ల నుంచి వేరే ప్రాంతానికి తరలించి, టిడిపి కార్య కర్తల్ని పోలీసులు చెల్లాచెదరు చేసిన తరువాత, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రౌడీమూకలు 2 కార్లుతగులబెట్టి, 5 కార్లు, 10 బైకులు ధ్వంసం చేశారు. బ్రహ్మారెడ్డి ఇంటితోపాటు రాజబోయినమధు ఇళ్లు, మాచర్ల పట్టణ టిడిపి కార్యాలయాన్ని తగులబెట్టారు. పావని అపార్ట్‌మెంట్‌లోని యర్రం పోలిరెడ్డి ఇంటిని ధ్వంసం చేసి,ఆ ఇంటిలోని 15 సవర్ల బంగారం, లక్షరూపాయల నగదు దొంగలించారు. గంటలతరబడి దహనాలు, విధ్వంసాలు, లూఠీలు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

**ఇది పోలీసులు, వైకాపా కలిపి చేసిన కుట్ర కాదా?**

గతంలో ఆత్మకూరు నుంచి 100 దళిత కుటుంబాలను గ్రామబహిష్కరణ చేశారు. దాడులకు సైతం పాల్పడ్డారు. కేసుపెట్టడానికి మాచర్ల వెళ్లి న పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమ, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, హైకోర్టు అడ్వకేట్ పారా కిషోర్ లపై తురకా కిషోర్ హత్యాప్రయత్నం చేశాడు.ఛలో ఆత్మకూరుకు పిలుపునిచ్చిన చంద్రబాబునాయుడు ఇంటిగేట్లకు పోలీసులు తాళ్లుకట్టారన్నారు.తురకా కిషోర్ జన్మదిన వేడుకలను సిఐ, ఎస్ ఐ సమక్షంలో పోలీస్ స్టేషన్ లో నిర్వహించారని,ఆ తర్వాత తురకాకిషోర్ కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చి రౌడీయిజానికి,హత్యా రాజకీయాలకు పట్టంకట్టారని ఆరోపణలు గుప్పించారు.పోలీసుల సమక్షంలోనే, తెలుగుదేశం పార్టీ కార్యాలయంతోపాటు, బ్రహ్మారెడ్డి ఇంటిని పెట్రోలు పోసి తగులబెట్టారన్నారు.దాదాపు మూడుగంటలపాటు, వైసిపి మూకలు, మాచర్లలో విధ్వంసకాండకు తెగబడుతుంటే, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.2004లో పరిటాల రవి హత్య జరిగిన సమయంలో పోలీసులు ఏవిధంగా వ్యవహరించారో, నేడు బ్రహ్మారెడ్డిని కూడా, అదేవిధంగా హతమార్చేందుకు, కుట్ర పన్నారని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు. పరిటాల రవిని హత్యచేయ డానికి, వారం రోజుల ముందు, కార్డన్ సెర్చి పేరిట తతంగం నిర్వహించి, ఏమీలేదని చెప్పారని గుర్తు చేసుకోవాలన్నారు. మాచర్లలో కూడా నిన్న ఉదయం కూడా, కార్డన్ సెర్చ్ డ్రామా నిర్వహించిన, గంటల వ్యవధిలోనే విధ్వంసకాండ చోటుచేసుకుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరక్షన్ లో, ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు పర్యవేక్షణ లోనే, విధ్వంసకాండ కొనసాగిందని ఆరోపించారు. డిజిపితోపాటు ఇతర పోలీసు అధికారులంతా గుంటూరులో ఉండగానే, వైసిపి మూకలు యథేచ్ఛగా, ప్రతిపక్షనేతలపై హత్యాయత్నం, భౌతికదాడు లకు దిగడంతో పాటు, వాహనాలు, ఇళ్లు లక్ష్యంగా చేసుకొని, ఈ అరాచకానికిపాల్పడ్డారన్నారు.మహిళలు, చిన్న పిల్లలని కూడా, కనికరం లేకుండా, ఇళ్లలోకి చొరబడి, వైసిపి మూకలు విధ్వంసానికి పాల్పడ్డాయని ఆరోపించారు. గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోండా ఉమ, బుద్ధా వెంకన్న, పారా కిషోర్ లపై హత్యాయత్నం చేసిన నేతలను, తురకా కిషోర్‌పై చర్యలు తీసుకోకుండా, మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చి, దాడులకు ప్రోత్సహించటం దారుణమన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై, వైసిపి మూకల మారణకాండ కొనసాగుతోందని ఆరోపణలు చేశారు.ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 40 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలను హతమార్చగా, అందులో కేవలం పల్నాడులోనే 13 మందిని పొట్టనబెట్టుకున్నా రని, రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలతో, పెట్టుబడులు పెట్టడానికి, ఎవరూ ముందుకు రావడం లేదని ఆరోపించారు. ప్రజల ఆస్తులతోపాటు, మానప్రాణాలకు, వైసిపి ప్రభుత్వంలో రక్షణలేకుండా పోయిందనడానికి, మాచర్ల ఘటన తాజా నిదర్శనమన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స (ఎన్ సిఆర్ బి) ప్రకారం హత్యలు, అత్యాచారాలు, దాడుల్లో, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలచిందన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైఫల్యానికి, క్షీణించిన శాంతిభద్రతలకు అద్దం పడుతున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై కేంద్రం జోక్యం చేసుకోవాల్సిందిగా తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తిచేస్తున్నామన్నారు

## ఉపాధ్యాయ బదలీ లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి...ఎపిటిఎఫ్ డిమాండ్..



గుంటూరు:-ఉమ్మడి గుంటూరు జిల్లా పరిదిలోని ఉపాధ్యాయులు,బదలీ రేషన్ లేజేషన్ లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనీ జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీ మతి పి.శైలజ కు ఎపిటిఎఫ్ (1938)జిల్లా శాఖ వినతిపత్రం ను అందజేసినట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గోవిందు వెళాంగణిరాజు, మేకల సుబ్బారావు తెలిపారు.బదలీలు అన్ని ఖాళీలు చూపాలనీ,1998/2008 డి.యస్.ఇ లో ఎంపిక అయున టీచర్లు ను మినియమ్ బేసిక్ పే ప్రకారం సెకండరీ గ్రేడ్ ఉపాద్యాయులు ను నియమించారు. ప్రస్తుతం జీరో సర్వీసు కు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందునవారికి కూడ బదలి చేసుకునే అవకాశం ఇవ్వాలనీ అన్నారుఉన్నత పాఠశాల లో గతం లో ఉపాద్యాయ,విధ్యార్థి నిష్పత్తి ల ప్రకారం పోస్ట్ లు మంజూరు చేసారు. కాని నేడు పాఠశాల ల సెక్షన్ ల ప్రకారం పోస్ట్ లు మంజూరు చేయుడం వలన కొన్ని పోస్ట్ లు సర్ ప్లస్ లో వెళ్ళుడం వలన వారికి కూడ అదనపు పాయింట్ లు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తుంది. జిల్లా విద్యాశాఖాధి కార్యాలయం లో గత నెలల వారిగా పెడింగ్ లో ఉన్న వీషా,పాస్‌పోర్ట్ లకు" నో అబ్జషన్ ‘ కు వారికి వెంటనే సర్టిఫికేట్ లు మంజూరు చేయవలెను.అదే విదంగా బదలీల షెడ్యూల్ ప్రకటించినక కూడ, అక్రమ పైరవీ బదలీ ను అపీ వేయక పోతే,ఎపిటిఎఫ్ జిల్లా విద్యాశాఖాధి కార్యాలయం, ఆర్జేడి కార్యాలయం లను ముట్టడి చేస్తామనీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టెబోయిన నరసింహారావు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సహాధ్యక్షుడు పి.రమేష్ ,జిల్లా నాయుకులు శ్రీ ప్రసాద్ గార్లు పాల్గొన్నారు.మేకల సుబ్బారావు ప్రదాన కార్యదర్శి ఎపిటిఎఫ్ గుంటూరు.

## ఏపీలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కీలక వ్యాఖ్యలు చేసిన మంత్రి రోజా.. టీడీపీ మాట మార్చిందన్న వైసీపీ నాయకురాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకురాలు రోజా వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ 175 స్థానాలు గెలుస్తుందన్నారు. ఆదివారం లంబసింగి పర్యటనకు వెళ్తూ.. అనకాపల్లి జిల్లాలోని రాయల్ పార్క్ రిసార్ట్సులో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి రోజా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ప్రకృతి అందాలు దెబ్బతినకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని రోజా స్పష్టం చేశారు. కరోనా పరిస్థితులు తగ్గుముఖం పట్టిన తర్వాత పర్యాటక రంగం మరింత పుంజుకుందని, టెంపుల్ టూరిజంలో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉందని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు వైసీపీనే గెలుస్తుందన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ, వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని గతంలో టీడీపీ చెప్పిన విషయాన్ని గుర్తు చేసిన రోజా.. ఆ తర్వాత టీడీపీ మాట మార్చిందన్నారు.సచివాలయ ఉద్యోగులను కొనసాగిస్తామని ఇప్పుడు టీడీపీ నేతలు చెబుతున్నారని, రోజుకో మాట మాట్లాడుతున్నారని రోజా విమర్శించారు. "జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ముఖ్యమంత్రి జగన్ వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడిందని, అభివృద్ధి చెందిందని ప్రజలు నమ్ముతున్నారు. ఆ నమ్మకాన్ని కాపాడుకునేలా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం. ప్రైవేట్ భాగస్వామ్యంతో టూరిస్ట్ ప్రాంతాల్లో మరిన్ని వసతులు కల్పించేందుకు మా వంతు కృషి చేస్తున్నాం. స్వదేశీ దర్శన్, ప్రసాద పథకాలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు నాలుగు ప్రాజెక్టులు మంజూరు అయ్యాయ"ని రోజా తెలిపారు.కాగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో గెలుపు దిశగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సీఎం జగన్ ఇప్పటికే సూచనలు చేశారు. అందులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంపై వైసీపీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గత ఎన్నికల్లో అక్కడ నుంచి పోటీ చేసిన భరత్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన జగన్.. వచ్చే ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానంటూ బంపర్ ఆఫర్ ఇచ్చారు. అలాగే గత ఎన్నికల్లో ఎమ్మెల్సీ లోకేష్ పోటీ చేసిన మంగళగిరి నియోజకవర్గం, ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడి టెక్కలి నియోజకవర్గంతో పాటు టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలపై జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

## తిరువూరు ఎమ్మెల్యే సీటు మళ్ళీ రక్షణనిధికేనా ?



ప్రజాపాలన, విస్సన్నపేట ప్రతినిధి: వచ్చే ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యేగా వై.ఎస్.ఆర్.సి.పి తరుపున మళ్ళీ కొక్కిరగడ్డ రక్షణనిధికే సీటు కేటాయిస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం విజయవాడలో జరిగిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు వివాహ్ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి, ఎమ్మెల్యే రక్షణనిధి మధ్య జరిగిన సంభాషణ తీరు, భుజం తట్టి అభయం ఇస్తున్నట్లు ఉండటంతో వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఎమ్మెల్యేగా రక్షణ నిధి పోటీ చేస్తారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం వర్క్‌షాపులో అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేల లిస్ట్‌లో ఎమ్మెల్యే రక్షణనిధి పేరు లేకపోవటంతో మళ్ళీ సీటు ఆయనకే అంటున్నారు. ప్రభుత్వం పరంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురాలేకపోవటం, కొన్ని చోట్ల ఇచ్చిన హామీలు నెరవేరకపోవటం, కార్యకర్తలందరినీ కలుపుకోకపోవటం వంటి మైనస్ పాయింట్లు వలన కొంతమంది సందేహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ హాజరైన ఎమ్మెల్యే ఏలూరి, సినీ నటులు నందమూరి తారకరత్న,



పర్చూరు, డిసెంబర్ 18, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గ పరిధిలోని, పాలపర్రు గ్రామంలో, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం, అత్యంత ఘనంగా,అంగరంగ వైభవంగా జరిగింది. అతిథులుగా టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రముఖ సినీనటులు నందమూరి తారకరత్న మాజీ ఎమ్మెల్యే రత్తయ్య తదితరులు హాజరై ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని అన్నారు. తొలుత అతిథులుగా హాజరైన, ఎమ్మెల్యే ఏలూరి తారకరత్న మాజీ ఎమ్మెల్యే రత్తయ్య తదితరులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి వంశాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బుచ్చిబాబుకి ఇంకా వెయిటింగ్ తప్పేలా లేదు!

అన్ని అనుకున్నట్లు జరిగితే బుచ్చిబాబు సానా యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాకు దర్శకత్వం వహించాలి. కానీ ఇప్పుడా కథ రామ్ చరణ్ వద్దకు వెళ్లడంతో? సీన్ రివర్స్ అయింది. ఎన్టీఆర్ కోసం బుచ్చిబాబు ఏడాదిన్నర కాలంగా వెయిట్ చేసాడు. తారక్ ని మాత్రమే తన కథలో ఇమేజినేషన్ చేసుకున్నారు. కానీ చివరి నిమిషంలో తారక్ హ్యాండ్ ఇవ్వడంతో ఆ ప్రాజెక్ట్ లోకి చరణ్ వచ్చి చేరారు.మరి చరణ్ తోనైనా ఈ సినిమా త్వరగా ప్రారంభం అవుతుందా? అంటే అదీ ఇప్పట్లో జరిగేలా కనిపించలేదు. చరణ్ కూడా తారక్ లానే గౌతమ్ తిన్ననూరికి హ్యాండ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ముందు అతని దర్శకత్వంలో ప్రాజెక్ట్ ప్రకటించి అటుపై మళ్లీ యుటర్న్ తీసుకున్నాడు. ఈ సినిమాని యూవీ



క్రియేషన్స్ నిర్మించాలి. కానీ బుచ్చిబాబబు-చరణ్ ప్రాజెక్ట్ ని మైత్రీమూవీ మేకర్స్...వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.మరి యూవీ క్రియేషన్స్ పరిస్థితి ఏంటి? అంటే ఇక్కడ చరణ్ కి యూవీ మేలిక వేసినట్లు సమాచారం. చరణ్ కేటాయించిన డేట్లు ప్రకారం తమ సంస్థలో సినిమా పూర్తిచేసిన తర్వాత ఇతర బ్యానర్లో సినిమా చేయాలని అప్పట్లోనే కండీషన్ పెట్టిందిట. గౌతమ్ ఎగ్జిట్ అయినా ఇచ్చిన కమిట్ మెంట్ ప్రకారం ఏదో ఒక దర్శకుడితో తమప్రాజెక్ట్ పూర్తిచేసిన తర్వాతనే ఇతర బ్యానర్లో సినిమా చేసుకోవాల్సిందిగా ఇటీవలే మరోసారి విజ్ఞప్తి చేసారుట.ఈమేరకు చరణ్ కోసం సదరు సంస్థే ఓ అగ్ర దర్శకుడిని సెట్ చేసే పనిలో వడ్డట్లు సమాచారం. మరి యూవీ కండీషన్ ప్రకారం చరణ్ ముందుకెళ్లాలని భావిస్తే గనుక బుచ్చి బాబు ఇంకా ఏడాదికి పైగానే వెయిట్ చేయాల్సిందే. శంకర్ సినిమా అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. రిలీజ్ తేదీని ఇంకా ప్రకటించని నేపథ్యంలో అదెప్పుడు రిలీజ్ అవుతుందో క్లారిటీ లేదు.శంకర్ సినిమా అంటే ఆలస్యమవ్వడానికి అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. అవన్నీ చూసుకుని చరణ్ యూవీ విషయంలో పాజిటివ్ గా ఉంటే? పట్టాలెక్కించి పూర్తి చేస్తాడు. ఈ సినిమాకు ఎలా లేదన్నా? పూర్తి చేసి రిలీజ్ చేయడానికి ఎనిమిది నెలలు సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఆ లెక్కన బుచ్చిబాబు చరణ్ కోసం ఇంకెన్నినెలలు వెయిట్ చేయాలన్నది ఊహకే వదిలేయాలి.

## రవితేజ డైలాగులు వారసులకి ఎక్కడో తగుల్తున్నాయా?



మాస్ మహారాజా రవితేజ సినీ ప్రస్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్రగ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్ హీరోగా ఎదిగిన వాడు. మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో నటుడయ్యాడు. ఆ తర్వాత అంతటి పేరు తెచ్చుకున్న నటుడాయన. నేచురల్ స్టార్ నాని.. విజయ్ దేవరకొండ లాంటి వారికి రవితేజ ఇనిస్పేరేషన్. అతన్ని స్ఫూర్తిగా తీసుకునే ఇండస్ట్రీలో ఎదిగారు ఇద్దరు. అటుపై రవితేజ...నాని..దేవరకొండ ముగ్గురు నేటి జనరేషన్ కి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఎలాంటి బ్యాకప్ లేకుండా పరిశ్రమలో ఎలా ఎదిగాలి అనడానికి ఆ ముగ్గురు నేటి తరానికి రోల్ మోడల్స్. అయితే ఈ మధ్య కాలంలో రవితేజ తన సినిమాల్లో సైతం తనని తాను వ్యక్తగతంగా ప్రొజక్ట్ చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది. చెప్పడానికి అవి సినిమాలో ఆ సీన్ కి సింక్ అయ్యే డైలాగులే అయినా...అవి వారసులకు ఇంకెక్కడో తగులుతున్నట్లే కనిపిస్తుంది.ఇటీవలి కాలంలో రవితేజ నటించిన చాలా సినిమాల్లో తాను సొంతంగా ఎలాంటి సపోర్ట్ లేకుండా ఎదిగినవాడినంటూ సందర్భం వచ్చినప్పుడల్లా డైలాగ్ ల రూపంలో అనేస్తున్నాడు. క్రాక్ లో బ్యాక్ గ్రౌండ్ అనే పదం వినిపిస్తే రవితేజ విలన్ గ్యాంగ్ పై బాదేయడం...ఆ సినిమా కథ అంతా బ్యాక్ గ్రౌంట్ చుట్టూనే తిరుగుతుంది. రామారావు ఆన్ డ్యూటీ బెంగాల్ టైగర్ లోనూ ఇదే తరహాలో సెటైర్లు పేల్చారు.బెంగాల్ టైగర్ లో నేను సపోర్ట్ తో పైకి వచ్చినవాడిని కాదు డైలాగ్... రామారావులో లక్కుతో పైకి రాలేదు లాంటి డైలాగులున్నాయి. తాజాగా ధమాకా లో అదే తరహా డైలాగులతో మోతెక్కిస్తున్నాడు. వెనుకున్న వాళ్లను చూసుకుని ముందుకొచ్చిన వాడిని కాదురోయ్..వెనకెవడు లేకపోయినా ముందుకు రావొచ్చు అని ఎగ్జాంపుల్ సెట్ చేసిన వాడిని అన్నారు. ఇవన్నీ ఆయా సందర్భాల్లో వచ్చిన డైలాగులే అయినా తగలాల్సిన వాళ్లకి ఎక్కడో తగులుతున్నట్లే గుస గుస వినిపిస్తుంది. ఇలా వరుసగా రవితేజ సినిమాల్లో పరోక్షంగా టాలీవుడ్ వారసులపై సెటైర్లు వేస్తున్నారంటూ ఫిలిం సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారుతోంది. మరి రాజా ఇంటెన్షన్ ఏంటో? ఆ పెరుమాళ్లకే ఎరుక.

## కొత్త ఆలోచనతో అన్నపూర్ణ స్టూడియోస్..!



చెన్నై నుంచి తెలుగు సినీ పరిశ్రమని హైదరాబాద్ కి తీసుకు రావడం కోసం ఎన్.టి.ఆర్ ఏయన్నార్ లాంటి వారు చాలా కృషి చేశారు. మన దగ్గర స్టూడియోస్ లేకపోవడం వల్లే అక్కడ దాకా వెళ్లాల్సి వస్తుందని అనుకుని రామకృష్ణ అన్నపూర్ణ స్టూడియోస్ రూపొందించారు. సిటీ నడిబొడ్డున బంజారా హిల్స్ జూబ్లీ హిల్స్ ఏరియాలకు దగ్గరగా ఉండే అన్నపూర్ణ స్టూడియోస్ అంటే సినీ పరిశ్రమ అడ్డాగా చెప్పొచ్చు. అక్కడ సినిమాకు సంబంధించిన అన్ని పనులు జరుగుతుంటాయి.స్టార్ హీరో సినిమా దగ్గర నుంచి స్మాల్ బడ్జెట్ సినిమా వరకు అక్కడ అన్ని సౌకర్యాలు ఉంటాయి. షూటింగ్.. ఎడిటింగ్.. డబ్బింగ్.. ఈవెంట్స్.. ఇలా అన్నిటికీ అన్నపూర్ణ అందుబాటులో ఉంటుంది. కేవలం సినిమాలే కాదు ఎన్నో రకాల రియాలిటీ షోస్ కి కూడా అన్నపూర్ణ స్టూడియోస్ వేదిక అవుతుంది. సినీ స్టూడియో అన్ని రకాల సినిమా రిలేటెడ్ ఫెసిలిటీస్ అందిస్తుంది. అయితే ఇప్పుడు సరికొత్తగా మరో అడ్వాన్స్డ్ ఫిల్మ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ని ప్రవేశ పెడుతుంది. అదేంటి అంటే అన్నపూర్ణ స్టూడియోలో కొత్తగా స్టేట్ ఆఫ్ ది స్టార్ట్ ఎల్.ఈ.డి వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్ ని ఏర్పాటు చేస్తున్నారట.ఫ్యూచర్ ను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త పద్ధతిని తీసుకొస్తున్నారట.

# రణబీర్ తర్వాత కింగ్ ఖాన్ ఏసేశాడు!

బాలీవుడ్ స్టార్ హీరోల టోన్ మారింది. ముఖ్యంగా వారి ఆలోచనా దృక్పథం అనూహ్యంగా విస్తృతిని పెంచుకుంది. ఇటీవలి కాలంలో దక్షిణాది ప్రేక్షకులపై అనాలోచిత పొగడ్తలు పెరిగాయి. ఇక్కడి వారిని పొగడకపోతే గల్లా పెట్టె నిండదని భయం పట్టుకుంది. ఖాన్ లు కపూర్ లు రోషన్ లు ఎవరైనా ఇప్పుడు భయపడుతున్నారు. ఎందుకంటే పాన్ ఇండియా స్టార్ డమ్ అందకపోతే కేవలం దక్షిణాది హీరోలు మాత్రమే పాన్ ఇండియా హీరోలుగా వెలిగిపోతారు. ఇది సహించలేనిది. ఒకప్పుడు భారతదేశ సినిమా అంటే హిందీ పరిశ్రమ అని చెప్పుకున్నవాళ్లందరికీ ఇది నామోషీ.అందుకని ఇప్పుడు బాలీవుడ్ లో టోన్ మారింది. దక్షిణాది ప్రేక్షకులను పొగడాలసిన సన్నివేశం కనిపిస్తోంది. నిన్నమొన్నటి వరకూ తెలుగు ఆడియెన్ ని .. తమిళ ఆడియెన్ (టోటల్ అరవ బెల్ట్) ని పెద్దగా పట్టించుకోని హీరోలంతా ఇడ్లీ సాంబార్! అంటూ వెకిలిగా మాట్లాడినవారంతా ఇప్పుడు టోన్ మార్చారు. అసలు దక్షిణాది ప్రేక్షకులు లేనిదే తాము లేమని అంటున్నారు. బతకలేమని కూడా అనేట్టున్నారు.చూస్తుండగానే రణబీర్ కపూర్.. అక్షయ్ కుమార్.. సల్మాన్ ఖాన్.. వరుణ్ ధావన్ ఇలా అందరూ దక్షిణాది మార్కెట్ పై గ్రిప్ పెంచుకోవాలని కలలు గంటున్న వైనం కనిపిస్తోంది. ఇప్పటికే రణబీర్ నటించిన బ్రహ్మాస్త్ర- వరుణ్ ధావన్ నటించిన తోడేలు (బేధియా) పాన్ ఇండియా కేటగిరీలో విడుదలయ్యాయి. ఇరువురు హీరోలు సౌత్ లో టూటైర్ సిటీలకు ప్రచారానికి విచ్చేసి ఇక్కడి ఆడియెన్ ని పొగిడేశారు. ఇకపై హిందీ అగ్ర హీరోలంతా ఒకరొకరుగా క్యూ కట్టనున్నారు. ఈసారి కేవలం మెట్రో నగరాలకే పరిమితం అయిపోకుండా తెలుగు రాష్ట్రాల్లోని టూటైర్ సిటీలకు కూడా వచ్చి ప్రచారం చేసేందుకు వెనకాడరన్నది అర్థమవుతోంది.ఇప్పుడు కింగ్ ఖాన్ షారుఖ్ వంతు. అతడు వరుస ఫ్లాప్ల తర్వాత ఐదేళ్ల విరామం తీసుకున్నాడు. గ్యాప్ తీసుకున్నా ఇప్పుడు తెలివైన ప్రణాళికలతో భారీ విజన్ తో దూసుకొస్తున్నాడు. ఇటీవల వరుస సినిమాలతో ఘనమైన లైనప్ ను కలిగి ఉన్నాడు. ఖాన్ నటించిన పఠాన్ 25 జనవరి 2023న విడుదల కానుంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు.తాజాగా ఖాన్ ట్విట్టర్ లో అభిమానులతో ముచ్చటిస్తూ తెలుగు ప్రేక్షకులపై ప్రశంసలు కురిపించాడు. అతడు తన ప్రేమ పరిధిని దక్షిణాదికి విస్తరించాడు. తెలుగు ప్రేక్షకుల గురించి మాట్లాడమని ఒక ట్విట్టరాటీ ప్రశ్నించగా.. అత్యంత వీడియో అక్షరాస్యులు .. ఉత్తేజకరమైన సినిమా వీక్షకులు అని షారుఖ్ పొగిడేశారు. అతడి ఉద్దేశం సినిమా టీవీ యూట్యూబ్ లేదా ఇంకేదైనా విజువల్స్ ని వీక్షించేందుకు దక్షిణాదిన ఎక్కువ ఇష్టపడతారని అనుకోవచ్చు. దక్షిణాది సినీప్రియులు గొప్పవారు అని భావించవచ్చు.మొత్తానికి కింగ్ ఖాన్ తెలుగు ఆడియెన్ తో పాటు అరవతంబీలను బాగా అర్థం చేసుకున్నట్టే కనిపిస్తోంది. అందుకే ఇప్పుడు తమిళ ట్యాలెంటెడ్ డైరెక్టర్ అట్లీతో పని చేస్తున్నాడు. చెన్నయ్ ఎక్స్ ప్రెస్ మూవీ తర్వాత మళ్లీ ఇటువైపు పూర్తిగా దృష్టి సారించాడు.



# దిల్ రాజు ఈ లాజిక్ ఎలా మిస్సయ్యాడో?

టాలీవుడ్ లో గత కొంత కాలంగా దిల్ రాజు కు సినిమాల్లోనూ డిస్ట్రిబ్యూషన్ పరంగానూ తిరుగులేదన్నది తెలిసిందే. అయితే తాజాగా ఆయన అన్న మాటలు ఇప్పుడు ఆయనకు ఇబ్బంది కరంగా మారబోతున్నాయా అంటే అవుననే చర్చ సోషల్ మీడియా వేదికగా జరుగుతోంది. ఇంత చిన్న లాజిక్ ని దిల్ రాజు ఎలా మిస్సయ్యాడబ్బా? అనే చర్చ కూడా మొదలైంది. వివరాల్లోకి వెళితే..తాజాగా ఓ మీడియాతో మాట్లాడుతూ దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత వివాదంగా మారాయి. విజయ్ కోలీవుడ్ లో నెంబర్ వన్ అని అజిత్ కి మించిన క్రేజ్ విజయ్ సొంతమని అజిత్ సినిమాకి మించి



విజయ్ సినిమాకు థియేటర్లు కేటాయించాలంటూ అన్న మాటలు ఇప్పడు తమిళనాట సరికొత్త వివాదానికి తెర తీశాయి. తమిళంలో విజయ్ తో నేను నిర్మించిన వారీసు తో పాటు అజిత్ హీరోగా నటించిన సినిమా కూడా తమిళనాడులో రిలీజ్ అవుతోంది. అజిత్ తో పోలిస్తే విజయ్ అక్కడ నెంబర్ వన్ స్టార్. అక్కడ మొత్తం 800 థియేటర్స్ వున్నాయని విజయ్ సినిమాకు 400 థియేటర్స్ మాత్రమే ఇస్తామంటున్నారని తాను మాత్రం మరో 50 కావాలని అడుగుతున్నాను అన్నారు.అంటే అక్కడ అజిత్ కంటే విజయ్ పెద్ద స్టార్ కాబట్టి తాను మరో 50 థియేటర్లు కావాలని అడుగుతున్నానని దిల్ రాజు చెబుతున్నాడు. అంటే ఇక్కడ టాలీవుడ్ లోనూ విజయ్ పెద్ద స్టారే అని చెబుతున్నాడా?.. చిరంజీవి బాలయ్యలను మించిన స్టార్ విజయ్ అని దిల్ రాజు భావిస్తున్నాడా?.. అక్కడ విజయ్ పెద్ద స్టార్ అయినప్పుడు తెలుగు మార్కెట్ లో చిరు బాలయ్య పెద్ద స్టార్సే కదా? .. మరి ఈ చిన్న లాజిక్ ని దిల్ రాజు ఎందుకు మిస్సవుతున్నాడు? అని కామెంట్ లు చేస్తున్నారు. ఈ తతంగంపై ఇండస్ట్రీ వర్గాల నుంచే సెటైర్లు పడుతున్నాయట.

# ఆల్ రౌండర్ అడివి శేష్..!

అమెరికా సెటిల్డ్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అడివి శేష్ సినిమాల మీద ఆసక్తితో ఇండియాకు వచ్చేశాడు. తనలోని రైటర్ ని నిద్రలేపి తన సినిమాలను తానే తీస్తూ వచ్చాడు. అయితే మొదట్లో అతన్ని ఎవరు పట్టించుకోలేదు.కానీ ఎప్పుడైతే క్షణం సినిమా వచ్చిందో అప్పటి నుంచి ఆడియన్స్ అటెన్షన్ ని పట్టేయగలిగాడు అడివి శేష్. క్షణం సినిమా అడివి శేష్ కెరీర్ ని టర్న్ తిప్పింది. ఇక అప్పటి నుంచి అతను వెనక్కి తిరిగి చూసుకోలేదు. యువ హీరోల్లో సొంత కథలతో దూసుకెళ్తున్న హీరోల్లో అడివి శేష్ ముందుంటాడు.రీసెంట్ గా రిలీజైన హిట్ 2తో డబుల్ హ్యాట్రిక్ సక్సెస్ లు అందుకున్న అడివి శేష్ తన నెక్ట్స్ సినిమా గూఢచారి సీక్వెల్ గూఢచారి 2తో రాబోతున్నాడు. ఆ సినిమా కూడా ప్రేక్షకుల అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని అంటున్నారు. ఇక నేటితో 39వ వసంతంలోకి అడుగు పెడుతున్నారు అడివి శేష్. ఎలాగైనా సినిమాల్లో రాణించాలన్న ఆలోచనతో చిన్న చిన్న పాత్రలు చేస్తూ వచ్చాడు అడిగి శేష్.తన మొదటి సినిమా సొంతం అన్న సంగతి ఎంతమందికి తెలుసు.. సొంతం సినిమా నుంచి సినిమాల్లో తన ఇష్టాన్ని అలాగే కొనసాగిస్తూ ఇప్పుడు యంగ్ హీరోల్లో వన్ ఆఫ్ ది స్ట్రాంగ్ పిల్లర్ గా నిలబడ్డాడు అడివి శేష్. ప్రతి సినిమాతో ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించాలి అన్నదే అడివి శేష్ ప్రయత్నం ఉంటుంది. అందుకే అతని సక్సెస్ రేటు అలా ఉందని చెప్పొచ్చు. కెరీర్ మొదట్లో అతన్ని ప్రేక్షకులు నమ్మడానికి కొంత టైం తీసుకున్నారు కానీ క్షణం నుంచి అతను ఒక్కో మెట్టు ఎక్కుతూ సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. అడివి శేష్ సినిమా అంటే తప్పకుండా అందులో కంటెంట్ ఉంటుంది అనేలా ప్రూవ్ చేసుకున్నాడు. అతను చేస్తున్న సినిమాలు అందుకుంటున్న విజయాలు అతన్ని మరింత స్ట్రాంగ్ గా మారేలా చేశాయి. ఇలానే రాబోయే రోజుల్లో మరెన్నో సూపర్ సక్సెస్ లు అందుకుని స్టార్ గా ఎదగాలని ఆశిద్దాం.



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com